# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య | సంచలన దినపత్రిక

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 04 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 గురువారం 26-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




6 గ్యారంటీలు, 420 హామీల అమలు తేదీ ప్రకటించాలి



స్టిక్కర్లపై ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంలో లేదు

### చెల్లికి ప్రమోషన్.. కూతురుకు వారసత్వం?
## కిమ్ కుటుంబంలో కీలక పరిణామాలు



ఉత్తర కొరియాలో కిమ్ సోదరికి కీలక పదోన్నతి

అధికారంపై పట్టు బిగిస్తున్న కిమ్ కుటుంబం

## చొక్కాలు విప్పడం కాదు..
### మీ మంత్రి బాగోతాలే అసలైన నగ్నత్వం!..

ప్రధానిపై రాహుల్ గాంధీ నిప్పులు

అమెరికా డీల్‌తో దేశాన్ని అమ్మేశారు..

ఆ ఎప్‌స్టీన్ లింకులే సిగ్గుచేటన్న కాంగ్రెస్ ఎంపీ

ప్రధాని 'నగ్న రాజకీయాల' విమర్శను తిప్పికొట్టిన లోక్ సభ ప్రతిపక్ష నేత

శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్యానికి పునాదులని వ్యాఖ్య



ఢిల్లీ: ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ చేసిన అర్ధనగ్న నిరసనలను ప్రధాని మోదీ 'నగ్న రాజకీయాలు' (నంగీ రాజ్‌నీతి) అని విమర్శించగా, దానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పదునైన సమాధానం ఇచ్చారు. మిగతా..2లో

# హెరిటేజ్‌పై ఆరోపణలు...
## అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

- కల్తీ నెయ్యి వ్యవహారంలో హెరిటేజ్‌పై ఆరోపణలను తీవ్రంగా ఖండించిన సీఎం చంద్రబాబు
- అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాల వెల్లడి
- హెరిటేజ్ ప్రభుత్వానికి ఎలాంటి ఉత్పత్తులు సరఫరా చేయలేదని స్పష్టం
- భారతీ సిమెంట్స్‌పై ప్రస్తావన తెచ్చి గత ప్రభుత్వంపై ఎదురుదాడి
- హైందవ ధర్మంపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు పూర్తి మద్దతు



అమరావతి: అసెంబ్లీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై లఘు చర్చ జరిగింది. తమ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్ ఫుడ్స్‌పై వస్తున్న ఆరోపణలను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యవహారంలో హెరిటేజ్‌ను అప్రతిష్ఠపాలు చేసేందుకు దురుద్దేశపూర్వకంగా మిగతా..2లో

## జడ్పీటీసీ, ఎంపీటీసీ
# ఎన్నికలకు బ్రేక్

- తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా
- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నిర్ణయం కోసం ఎదురుచూపు
- కేంద్రం తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ భేటీలో నిర్ణయం




హైదరాబాద్: తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఇప్పట్లో జరిగే సూచనలు కనిపించడం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నందున, దానిపై స్పష్టత వచ్చాకే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం మిగతా..2లో

### కేరళ ఇకపై 'కేరళం'.. పేరు మార్పు
## ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం



కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేంద్రం ఆమోదం

కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

### "నేను ఇంకెన్నాళ్లు జీవించి ఉంటానో
## తెలీదు.." ట్రంప్ భావోద్వేగం



మార్-ఎ-లాగో ఘటనపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు

తనపై చాలామంది కన్నేశారంటూ నిర్వేదం

## సోము వీర్రాజుపై బొత్స వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం



మండలిలో మంత్రి నారా లోకేశ్

శాసనమండలిలో సోము వీర్రాజుపై బొత్స సత్యనారాయణ వ్యక్తిగత వ్యాఖ్యలు

బొత్స వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని మండిపడ్డ మంత్రి నారా లోకేశ్



### గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని
## నేనెప్పుడూ చెప్పలేదు

- కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ కల్యాణ్
- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలన్న పవన్
- నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి
- తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు

అమరావతి: తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ మిగతా..2లో

# రూ.234 కోట్లతో 59 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా జరిగింది
## గత ఐదేళ్లలో 2032 ఆలయాలపై దాడులు జరిగాయి

- ఆ రోజు ఎన్డీడీబీ నివేదిక ఆధారంగానే నేను కల్తీ నెయ్యిపై మాట్లాడాను
- కల్తీ అని తేలిన నివేదికను నాటి ఛైర్మన్ తొక్కిపెట్టారని సీఎం వెల్లడి
- నాటి టీటీడీ ఛైర్మన్ పీఏ రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారని ఆరోపణ



అమరావతి: తాను ఎన్డీయే సమావేశంలో టీటీడీ కల్తీ నెయ్యి గురించి మాట్లాడింది జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్డీడీబీ) ఇచ్చిన నివేదిక ఆధారంగానేనని ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభలో స్పష్టం చేశారు. మంగళవారం అసెంబ్లీలో 'కల్తీ నెయ్యి' వ్యవహారంపై జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో (టీటీడీ) జరిగిన అక్రమాలను, వ్యవస్థలను నిర్వీర్యం చేసిన తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, మిగతా..2లో

## ఆపరేషన్ ఆక్టోపస్...
### డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్



- 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో దేశవ్యాప్త సైబర్ ముఠా అరెస్ట్
- 16 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు.. 104 మంది అరెస్ట్
- నిందితులకు సహకరించిన బంధన్ బ్యాంక్ అధికారి కూడా అరెస్ట్
- దేశవ్యాప్తంగా 1,055 కేసుల్లో 127 కోట్ల మోసాలు చేసినట్లు గుర్తింపు

# ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు..?

రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్

గాంధీ కుటుంబానికి వేల కోట్లు పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై ఆరోపణ

ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన వైనం

రైతు బంధు, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ

పాలనను వదిలేసి దోపిడీకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ధ్వజం

సీఎం అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని నిలదీత



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి, దోపిడీయే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని, తెలంగాణ ప్రజల సొమ్మును ఢిల్లీలోని గాంధీ కుటుంబానికి తరలిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే మిగతా..2లో

## 'మేం తట్టి లేపితేనే రివ్యూలా?'..
### రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు



- బీఆర్ఎస్ హయాంలో దేవాదుల పనులు 90 శాతం పూర్తయ్యాయన్న హరీశ్
- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రేవంత్ ఫ్యూచర్ సిటీ కలలు కంటున్నారని వ్యాఖ్య
- ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరోసారి తారాస్థాయికి చేరింది. ఈరోజు వరంగల్ పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల జాప్యంపై ఆయన నిప్పులు చెరిగారు. ' మిగతా..2లో

## సోము వీర్రాజుపై బొత్స వ్యాఖ్యలు
# తీవ్ర అభ్యంతరకరం

అమరావతి: శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్ సోము వీర్రాజును ఉద్దేశించి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలు వ్యక్తిగత దాడి కిందకే వస్తాయని, వాటిని తక్షణమే సభా రికార్డుల నుంచి తొలగించాలని ఛైర్మన్‌ను డిమాండ్ చేశారు. వాస్తవాలు వినే ఓపిక లేక వాకౌట్ చేయడం ప్రతిపక్ష నేత బొత్సకు ఫ్యాషన్ గానే కాకుండా, ప్యాషన్‌గానూ మారిందని ఆయన ఎద్దేవా చేశారు. మంగళవారం నాడు శాసనమండలిలో శాంతిభద్రతల అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చ వాడివేడిగా సాగింది. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. చిలకలూరిపేటలో జరిగిన ప్రధాని సభను సరిగా నిర్వహించలేకపోయారని, భద్రతా వైఫల్యం కారణంగానే అప్పటి ఎస్పీపై బదిలీ వేటు పడిందని గుర్తుచేశారు. సోము వీర్రాజు వ్యాఖ్యలపై వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర అభ్యంతరం తెలిపారు. సోము వీర్రాజు ఎవరో ఒకరిని మెప్పించడానికి, భజన చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కూటమి పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శిస్తూ, చర్చలో ప్రధాని ప్రస్తావన తీసుకురావడాన్ని నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. దీనిపై హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. వైసీపీ సభ్యులు అబద్ధాలు చెప్పి వాకౌట్ చేస్తారని విమర్శించారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ బొత్స తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "బొత్స వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరం. మేం ఇక్కడికి సభ్యులను మెప్పించడానికి రాలేదు. ఆ రోజు ప్రధాని సభలో మేమంతా ఉన్నాం. ఎంత ఇబ్బంది పడ్డామో మాకు తెలుసు. కనీస భద్రత కల్పించలేదు, బ్యారికేడ్లు విరిగిపోయాయి. ప్రధాని మాట్లాడుతుండగా మైక్ కూడా కట్ అయింది. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం నోటీసు ఇచ్చి అధికారులను సస్పెండ్ చేసిన విషయం బొత్స తెలుసుకోవాలి" అని లోకేశ్ అన్నారు. "శాంతిభద్రతలపై చర్చ జరుగుతుంటే వాకౌట్ ఎందుకు? వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత మాపై, వినాల్సిన బాధ్యత వారిపై లేదా? మధ్యాహ్నం రెండు కాగానే వారికి ఆకలేస్తుంది, వాకౌట్ అని బయటకు వెళతారు. సోము వీర్రాజుపై బొత్స వ్యక్తిగత దాడికి దిగారు. ఇది ఏమాత్రం సరికాదు. ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలి" అని లోకేశ్ మండలి ఛైర్మన్‌ను కోరారు. దీంతో సభలో కొంతసేపు గందరగోళ వాతావరణం నెలకొంది.

## ఆపరేషన్ ఆక్టోపస్...
# డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్

హైదరాబాద్ : హైదరాబాద్ పోలీసులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో, దేశంలోని 16 రాష్ట్రాల్లో విస్తరించిన అతిపెద్ద సైబర్ నేరాల ముఠా గుట్టురట్టు చేశారు. పెట్టుబడులు, ట్రేడింగ్, 'డిజిటల్ అరెస్ట్' వంటి మోసాలతో అమాయక ప్రజల నుంచి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న ఈ నెట్‌వర్క్‌కు చెందిన 104 మందిని అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్ వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇటీవలి కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయి. అమాయకులను నమ్మించి, భయపెట్టి, వారి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో డీసీపీ (సైబర్‌క్రైమ్స్) వి. అరవింద్ బాబు నేతృత్వంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు (జజూరా) ఈ మోసాలపై లోతైన దర్యాప్తు చేపట్టారు. నేరగాళ్లు బాధితుల నుంచి దోచుకున్న సొమ్మును మళ్లించడానికి ఉపయోగిస్తున్న 151 బ్యాంకు ఖాతాలను గుర్తించారు. ఈ ఖాతాల ఆధారంగా దేశవ్యాప్తంగా విస్తరించిన ముఠా వివరాలను ఛేదించారు. ఈ భారీ నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకిలించేందుకు 32 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారుల నేతృత్వంలోని ఈ బృందాలు 10 రోజుల పాటు మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో ఏకకాలంలో మెరుపుదాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో మొత్తం 104 మందిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో 86 మంది 'మ్యూల్ అకౌంట్ హోల్డర్లు' ఉన్నారు. వీరు తమ బ్యాంకు ఖాతాలను కమీషన్ కోసం సైబర్ నేరగాళ్లకు అప్పగించారు. మరో 17 మంది ఈ ఖాతాలను సేకరించి ముఠా సూత్రధారులకు అందించే ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ ముఠాతో కుమ్మక్కై నకిలీ ఖాతాలు తెరిచేందుకు సహకరించిన బంధన్ బ్యాంకుకు చెందిన ఓ రిలేషన్‌షిప్ మేనేజర్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన ఈ నిందితులకు దేశవ్యాప్తంగా నమోదైన 1,055 సైబర్ ఫ్రాడ్ కేసులతో సంబంధం ఉన్నట్లు తేలిందని, ఈ మోసాల మొత్తం విలువ సుమారు రూ.127 కోట్లు ఉంటుందని కమిషనర్ తెలిపారు. నిందితుల నుంచి రూ.36 లక్షల నగదు, 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్ కార్డులు, 234 డెబిట్/క్రెడిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు, 152 బ్యాంకు పాస్‌బుక్‌లు, 56 కంపెనీ స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (స్పెషల్ బ్రాంచ్) ఎస్.ఎం. విజయ్ కుమార్, డీసీపీ అరవింద్ బాబు పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ విజయవంతమైందని కమిషనర్ ప్రశంసించారు. సైబర్ నేరాల పట్ల 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబిస్తున్నామని, ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ముఠాలోని ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశామని, సైబర్ నేరగాళ్లకు సహకరించే బ్యాంకు అధికారులు, మ్యూల్ ఖాతాదారులతో సహా ఎవరినీ వదిలిపెట్టేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

## చెల్లికి ప్రమోషన్.. కూతురుకు వారసత్వం?
# కిమ్ కుటుంబంలో కీలక పరిణామాలు

ఢిల్లీ: ఉత్తర కొరియాలో అప్రతిహత అధికారాన్ని చెలాయిస్తున్న కిమ్ కుటుంబం, దేశంపై తన పట్టును మరింత పటిష్ఠం చేసుకుంటోంది. అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్‌కు కీలక పదోన్నతి లభించడమే ఇందుకు నిదర్శనం. దేశ భవిష్యత్ విధానాలను నిర్దేశించేందుకు జరుగుతున్న వర్కర్స్ పార్టీ కాంగ్రెస్ సమావేశాల వేదికగా ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ పరిణామం కిమ్ కుటుంబ పాలన మరింత బలపడుతోందన్న సంకేతాలను స్పష్టంగా పంపుతోంది. అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కేసీఎన్ఏ) నివేదిక ప్రకారం ఇప్పటివరకు వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా సెంట్రల్ కమిటీలో వైస్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్న కిమ్ యో జోంగ్‌ను ఇప్పుడు ఓ డిపార్ట్‌మెంట్‌కు డైరెక్టర్‌గా నియమించారు. అయితే, ఆమెకు ఏ విభాగాన్ని కేటాయించారనే దానిపై స్పష్టత రాలేదు. ఐదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ పార్టీ కాంగ్రెస్ సమావేశాల్లో కిమ్ జోంగ్ ఉన్ పార్టీ జనరల్ సెక్రటరీగా తిరిగి ఎన్నికయ్యారు. మరోవైపు కిమ్ జోంగ్ ఉన్ తర్వాత ఆయన వారసురాలిగా టీనేజ్ కుమార్తె కిమ్ జు ఏను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తోందని దక్షిణ కొరియా గూఢచార సంస్థ ఇటీవల అంచనా వేసింది. ఇది నిజమైతే 1940ల నుంచి కొనసాగుతున్న కిమ్ కుటుంబ పాలన భవిష్యత్తులోనూ కొనసాగనుంది. కిమ్ కుటుంబంలో ఇతర సభ్యుల జీవితాలు విషాదాంతమైన నేపథ్యంలో కిమ్ యో జోంగ్ ఉన్నత స్థానానికి చేరుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కిమ్ జోంగ్ ఉన్ తన సోదరుడు, రాజకీయ ప్రత్యర్థి అయిన కిమ్ జోంగ్ నామ్‌ను 2017లో హత్య చేయించారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం పార్టీ కాంగ్రెస్ సమావేశాల్లో దేశ దీర్ఘకాలిక లక్ష్యాలపై చర్చిస్తున్నట్లు కేసీఎన్ఏ తెలిపింది. అయితే, అమెరికాతో విధానం, అణ్వస్త్ర ప్రణాళికలపై కిమ్ జోంగ్ ఉన్ ఇంకా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. దేశ అణు యుద్ధ నిరోధక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే ప్రణాళికలను ఈ సమావేశంలో స్పష్టం చేస్తానని ఆయన గత నెలలో ప్రకటించిన విషయం తెలిసిందే.

## కేరళ ఇకపై 'కేరళం'.. పేరు మార్పు
# ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం

కేరళం: కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ మేరకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో కేరళ ప్రజల చిరకాల డిమాండ్ నెరవేరనుంది. మలయాళ భాషలో కేరళ రాష్ట్రాన్ని 'కేరళం' అనే పిలుస్తారు. ఈ స్థానిక ఉచ్చారణకు అనుగుణంగా అధికారిక పేరును కూడా మార్చాలని కోరుతూ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని ప్రభుత్వం 2024 జూన్ 24న శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఈ ప్రతిపాదనకే ఇప్పుడు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. గతంలో 2023లోనూ ఇలాంటి తీర్మానం చేసిన విషయం తెలిసిందే. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తర్వాత ఈ ప్రక్రియ మరో దశకు చేరుతుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, రాష్ట్రపతి 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను రాష్ట్ర శాసనసభ అభిప్రాయం కోసం పంపుతారు. అక్కడి నుంచి ఆమోదం లభించాక, ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత రాజ్యాంగ సవరణ ద్వారా పేరు మార్పు అధికారికంగా అమల్లోకి వస్తుంది. వచ్చే ఏప్రిల్-మే నెలల్లో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ నిర్ణయం వెలువడటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో ఒరిస్సాను 'ఒడిశా'గా, పాండిచ్చేరిని 'పుదుచ్చేరి'గా మార్చిన తరహాలోనే ఇప్పుడు కేరళ పేరు కూడా మారుతోంది.

## "నేను ఇంకెన్నాళ్లు జీవించి ఉంటానో
# తెలీదు.." ట్రంప్ భావోద్వేగం

ఢిల్లీ: మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. "నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ (జీవించి) ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా?" అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని ఆయన గుర్తుచేశారు. "బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం" అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల ప్రాంతంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా వెల్లడైంది.

## గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని
# నేనెప్పుడూ చెప్పలేదు

అమరావతి: తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ నిందించలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దోషులను వెనకేసుకు రాకుండా, చట్ట ప్రకారం విచారణకు సహకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఎన్డీఏ సమావేశంలో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) నివేదికను ప్రస్తావించిన తర్వాతే తనకు పూర్తి వివరాలు తెలిశాయన్నారు.

పాల చుక్క లేకుండా రసాయనాలతో నెయ్యి

సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలోని అంశాలను పవన్ కల్యాణ్ సభలో వివరించారు. లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్, ప్రమాదకర రసాయనాలతో దాన్ని తయారు చేశారని సిట్ తేల్చి చెప్పిందన్నారు. ఈ కేసులో 36 మందిని నిందితులుగా చేర్చారని, ఇది శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రగా సిట్ అభివర్ణించిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితోనే తయారయ్యాయని టీటీడీ రికార్డులు చెబుతున్నాయని, తద్వారా 11 కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఈ కల్తీ నెయ్యితో చేసినవేనని ఆయన పేర్కొన్నారు.

టెండర్ నిబంధనల మార్పుతోనే కుట్ర

గత ప్రభుత్వ హయాంలో తమకు నచ్చిన సంస్థలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకే ప్రణాళిక ప్రకారం టెండర్ నిబంధనలను నీరుగార్చారని పవన్ ఆరోపించారు. నెయ్యి సరఫరా చేసే సంస్థకు ఉండాల్సిన కనీస వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలన్న నిబంధనను తొలగించారని, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి కుదించారని వివరించారు. ఈ మార్పుల తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్న 'బోలే బాబా', 'వైష్ణవి డైరీస్' వంటి సంస్థలకు కనీస అర్హతలు కూడా లేవని సిట్ చార్జిషీట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై తాను స్పందించకపోవడం పట్ల పశ్చాత్తాపంతోనే దీక్ష చేశానని పవన్ గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందూ ధర్మంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. "ఇదే ఘటన ఏ ఇతర మతానికి జరిగినా దేశం, ప్రపంచం గగ్గోలు పెట్టేవి. హిందువులు కులాల పేరుతో విడిపోయి ఉండటం వల్లే మన ధర్మంపై దాడులు జరుగుతున్నప్పుడు తీవ్రత ఉండటం లేదు. ఇతర మతాల వారి ఐక్యతను చూసి మనం నేర్చుకోవాలి," అని అన్నారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తున్న వారు తిరుమల వెళ్లి ఆ స్వామి కళ్లలోకి ఎలా చూడగలరని ప్రశ్నించారు. శ్రీకృష్ణదేవరాయులు తన ఆముక్త మాల్యదలో చెప్పిన పద్యాన్ని ఉటంకిస్తూ, దేవుడి సొమ్ముపై ఆశ ఉన్నవారికి ఆలయ అధికారం ఇవ్వరాదని, అలా ఇస్తే రాజ్యమే నాశనమవుతుందని ఆ పద్యం చెబుతోందని, గత ప్రభుత్వంలో సరిగ్గా అదే జరిగిందని పవన్ విమర్శించారు. ఈ పాపానికి పాల్పడిన దోషులు ఎవరైనా వారికి శిక్ష పడాల్సిందేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ ఏకకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

# రూ.234 కోట్లతో 59 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా జరిగింది

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఎవరికి ఏ కష్టం వచ్చినా వేంకటేశ్వరస్వామిని మొక్కుకుంటాం. అలాంటిది 2019-24 మధ్య స్వామివారికి జరిగిన అపచారం పట్ల ఎంతో ఆవేదన చెందాం. దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని పోరాడితే మాపైనే కేసులు పెట్టి వేధించారు. అందులో నేనూ బాధితుడినే. రామతీర్థంలో రాముడి తల నరికితే అక్కడికి వెళ్లినందుకు నాపై కేసు పెట్టారు" అని గుర్తుచేశారు. తనపై 23 క్లేమోర్ మైన్స్ దాడి జరిగినప్పుడు శ్రీవారే తనను కాపాడారని, ఆయన సేవలో ఉంటేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందని తాను బలంగా నమ్ముతానని ఉద్వేగంగా ప్రసంగించారు. గత ప్రభుత్వ పెద్దల అండతో ఒక సిండికేట్‌గా ఏర్పడి ఈ కల్తీ నెయ్యి కుట్రకు పాల్పడ్డారని చంద్రబాబు ఆరోపించారు. "టెండర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా మార్చి, నాణ్యతా ప్రమాణాలను తగ్గించారు. 2022 మే నెలలోనే భోలేబాబా సంస్థ నెయ్యి నాణ్యతపై ఫిర్యాదు అందింది. ఆగస్టులో సీఎఫ్టీఆర్ఐ ల్యాబ్ రిపోర్టులో 'బీటా సిటోస్టెరాల్'తో నెయ్యి కల్తీ జరిగిందని స్పష్టంగా తేలినా, నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆ నివేదికను తొక్కిపెట్టారు. ఒకవేళ ఆరోజే చర్యలు తీసుకుని ఉంటే ఇంత అపచారం జరిగేది కాదు" అని విమర్శించారు. ఈ కల్తీ నెయ్యితో సుమారు 20.01 కోట్ల లడ్డూలను తయారుచేసి భక్తులకు విక్రయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుంభకోణంలో భాగంగా నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఏకంగా రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారని, నకిలీ సర్టిఫికెట్లతో టెండర్లు దక్కించుకుని ఏఆర్ డైరీ నుంచి ఈ కల్తీ నెయ్యి సరఫరా చేశారని చంద్రబాబు ఆరోపించారు. "టీటీడీలోని సాంకేతిక నిపుణులకు ఖరీదైన ఫోన్లు ఎరవేసి కల్తీకి గేట్లు తెరిచారు. సిట్ దర్యాప్తులో లంచాల వివరాలతో కూడిన డైరీ, మోనో గ్లిసరైట్, ఎసిటిక్ యాసిడ్ లాంటి రసాయనాల డ్రమ్ములు బయటపడ్డాయి," అని వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ అంశంపై సిట్ వేయాలని భావిస్తే, వైసీపీ నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లి దానిని అడ్డుకునే ప్రయత్నం చేశారని, కానీ కోర్టు సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించిందని గుర్తుచేశారు. గత ఐదేళ్ల పాలనలో కేవలం నెయ్యి కుంభకోణమే కాదని, హిందూమతంపై, దేవాలయాలపై ప్రణాళికాబద్ధంగా దాడి జరిగిందని చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "తిరుమలకు వెళ్లే ఆర్టీసీ బస్సు టికెట్లపై జెరుసలేం యాత్ర అంటూ అన్యమత ప్రచారం చేశారు. అసలు లేని పింక్ డైమండ్ చోరీ అయిందని నాపై దుష్ప్రచారం చేసి శ్రీవారి ప్రతిష్ఠను దిగజార్చారు. టీటీడీ బోర్డును 85 మంది సభ్యులతో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. పరకామణిలో చోరీ జరిగితే దాన్ని సెటిల్ చేసేందుకు ప్రయత్నించి, దేవుడి హుండీ వ్యవహారాన్ని చులకన చేశారు. తిరుమలలో డిక్లరేషన్‌పై సంతకం చేయకుండా దౌర్జన్యంగా వ్యవహరించారు" అని గత ఘటనలను ఏకరువు పెట్టారు. 2019-24 మధ్య రాష్ట్రవ్యాప్తంగా 2032 దేవాలయాలపై దాడులు జరిగాయని, రామతీర్థంలో రాముడి విగ్రహం శిరచ్ఛేదం, అంతర్వేది, బిట్రగుంట రథాల దగ్ధం, దుర్గగుడి వెండి సింహాల చోరీ వంటి ఘటనల్లో ఒక్కరిపైనా సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో దేవాలయాలపై దాడులకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, దోషులను కఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే టీటీడీ ఈవోను నియమించి ప్రక్షాళన చర్యలు చేపట్టామని, ఎన్డీడీబీ నివేదిక ఆధారంగానే తాను కల్తీ జరిగిందని చెప్పానని స్పష్టం చేశారు.

# ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు..?

మొదటి పేజి తరువాయి

ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా సమస్యలపై కాకుండా, రేవంత్ రెడ్డి గాంధీ కుటుంబానికి సమర్పించుకుంటున్న వేల కోట్ల రూపాయల గురించే చర్చ జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. రెండేళ్ల కాలంలోనే ఢిల్లీకి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వద్ద వెయ్యి కోట్లు సిద్ధంగా ఉన్నాయంటే, రాష్ట్ర ప్రజల సొమ్మును ఇంకెన్ని వేల కోట్లు మింగేశారో అర్థం చేసుకోవాలని అన్నారు. "ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా? లేక నీ అబ్బ సొమ్మా? ఎక్కడి నుంచి తెచ్చావు?" అని ముఖ్యమంత్రిని ఉద్దేశించి కేటీఆర్ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజల కష్టార్జితాన్ని దోచుకుని గాంధీ కుటుంబానికి కప్పం కడతారా అంటూ మండిపడ్డారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అగాధంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో డిసెంబర్‌లోనే రైతుల ఖాతాల్లో చేరే రైతుబంధు నిధులు, మార్చి నెల వచ్చినా ఇప్పటికీ అందించలేకపోయారని ఎద్దేవా చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి, రుణమాఫీ చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేవని దుయ్యబట్టారు. కనీసం రైతులు పండించిన జొన్న, పత్తి పంటలను కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన చరిత్ర రేవంత్ రెడ్డిదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి ఇంత బాహాటంగా అవినీతికి పాల్పడుతుంటే ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏం చేస్తున్నాయని ఆయన నిలదీశారు.

# 'మేం తట్టి లేపితేనే రివ్యూలా?'..

ముఖ్యంగా వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల జాప్యంపై ఆయన నిప్పులు చెరిగారు. "మేము క్షేత్రస్థాయికి వచ్చి తట్టి లేపితేనే ముఖ్యమంత్రి నిద్ర లేస్తున్నారని... మేము ప్రాజెక్టులను విజిట్ చేసిన వెంటనే ఆయన రివ్యూలు నిర్వహిస్తున్నారు" అంటూ ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును హరీశ్ రావు ఎండగట్టారు. తమ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, ఒక్క ఎకరా భూమిని కూడా సేకరించలేదని, కొత్తగా ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని విమర్శించారు. దేవాదుల తమకు మొదటి ప్రాధాన్యత అని చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు పొంతన లేదని, కేవలం డెడ్ లైన్లు మార్చుకుంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పేదల ఆరోగ్యం కోసం కేసీఆర్ 'హెల్త్ సిటీ' నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం 'ఫ్యూచర్ సిటీ' కలలు కంటున్నారని హరీశ్ రావు విమర్శించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతోనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను అటకెక్కించారని ఆరోపించారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి దయనీయంగా మారిందని, ఏడాదిన్నరగా గుండె ఆపరేషన్లు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాము ఏర్పాటు చేసిన మూడు ఆక్సిజన్ ప్లాంట్లలో ప్రస్తుతం ఒక్కటి కూడా పనిచేయకపోవడం ఈ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పాలనలో విఫలమైన ప్రభుత్వంపై ఇకనుంచి రాజీలేని పోరాటం చేస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. "రెండేళ్లు ఓపిక పట్టాం.. ఇక గల్లా పట్టి అడుగుతాం" అంటూ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. అసెంబ్లీలో కెమెరాలు తిప్పకుండా, మైకులు కట్ చేయకుండా తమతో చర్చించే దమ్ము ముఖ్యమంత్రికి ఉందా అని సవాల్ విసిరారు. అభివృద్ధి పనుల్లో ఇదే నిర్లక్ష్యం కొనసాగితే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్షలకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

# చొక్కాలు విప్పడం కాదు..
## మీ మంత్రి బాగోతాలే అసలైన నగ్నత్వం!..

ప్రధాని విమర్శలను ఆయన వైపుకే మళ్లిస్తూ.. అసలైన సిగ్గుచేటు ఏంటో రాహుల్ వివరించారు.

అసలైన సిగ్గుచేటు ఏది?

"నరేంద్ర మోదీ గారూ, అహింసతో కూడిన శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్యానికి పునాదులు. మా కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడం సిగ్గుచేటని మీరు అంటున్నారు. కానీ, సెక్స్ అఫెండర్ జెఫ్రీ ఎప్ స్టీన్ ఫైల్స్ లో మీ పేరు, మీ స్నేహితుడి పేరు, మీ కేంద్ర మంత్రి పేరు బయటపడటం కంటే సిగ్గుచేటు మరొకటి ఉంటుందా? దీనికి మీరు ఏం సమాధానం చెబుతారు?" అని రాహుల్ నిలదీశారు.

దేశాన్ని అమ్మేశారు..

అమెరికాతో ట్రేడ్ డీల్ ద్వారా మీరు దేశాన్ని అమ్మేశారని, ఆ రహస్య ఒప్పందమే దేశానికి అసలైన అవమానమని రాహుల్ ధ్వజమెత్తారు. గాంధీజీ, భగత్ సింగ్ చూపిన పోరాట మార్గాన్ని అనుసరిస్తుంటే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోందని ఆయన ప్రశ్నించారు. నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులను వేధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

ఇదీ నేపథ్యం..

ఇటీవల వెలుగులోకి వచ్చిన 'ఎప్ స్టీన్ ఫైల్స్' లో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేరు ఉన్నట్లు వస్తున్న ఆరోపణలను అస్త్రంగా చేసుకున్న రాహుల్ గాంధీ.. ప్రధాని చేసిన 'నగ్న రాజకీయాల' విమర్శను తిప్పికొట్టారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అవమానించవద్దని ఆయన హితవు పలికారు.

## హెరిటేజ్‌పై ఆరోపణలు...
# అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు

కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ, సభలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "హెరిటేజ్ సంస్థ మా కుటుంబ వ్యాపారం. ప్రభుత్వ సహకారం లేకుండా నీతి, నిజాయతీతో నిలబడింది. ఇప్పటివరకు హెరిటేజ్ నుంచి ఒక్క కేజీ నెయ్యిని కూడా ప్రభుత్వ శాఖలు కొనుగోలు చేయలేదు. అయినా వారి పత్రికలో మా సంస్థపై వ్యతిరేక కథనాలు రాశారు. రోజూ 20 లక్షల లీటర్ల పాలు సేకరిస్తూ నిజాయతీగా వ్యాపారం చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. నెయ్యి వ్యవహారాన్ని హెరిటేజ్ డెయిరీకి ముడిపెట్టే ప్రయత్నాన్ని ఆయన తప్పుబట్టారు. వివాదానికి కేంద్రంగా ఉన్న పూణేలోని ఇందాపూర్ డెయిరీ గురించి సీఎం వివరణ ఇచ్చారు. "ఇందాపూర్ డెయిరీ అనేది ఒక ప్రసిద్ధ కో-మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థ.

# జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు బ్రేక్

మొదటి పేజి తరువాయి

ఇటీవల రాష్ట్రంలో జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. సుమారు 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 80 శాతానికి పైగా స్థానాలను కైవసం చేసుకుని మంచి జోరు మీద ఉంది. ఇదే ఊపులో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు కూడా పూర్తి చేయాలని పార్టీ నాయకత్వం భావించింది. అయితే, ఎన్నికల హామీ అయిన బీసీ రిజర్వేషన్ల పెంపు అంశానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తాజా నిర్ణయంతో స్పష్టమవుతోంది. కేబినెట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును ఇప్పటికే కేంద్రానికి పంపామని, దానిపై ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచిచూద్దామని మంత్రులతో అన్నట్లు తెలిసింది. కేంద్రం నిర్ణయం తర్వాతే పరిషత్ ఎన్నికల ప్రక్రియను మొదలుపెట్టాలని, అప్పటివరకు ఆగడం మేలని సీఎం సూచించగా, మంత్రులు కూడా ఏకగ్రీవంగా అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దీంతో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేంత వరకు తెలంగాణలో పరిషత్ ఎన్నికల సందడి మొదలయ్యే అవకాశం లేదు.

## ఇది మహాపచారం... గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత
# తీసుకోకపోవడం దుర్మార్గం: కల్తీ నెయ్యిపై సీఎం చంద్రబాబు

అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందని, ఇది దేవుడికే అపచారం చేసిన మహా పాపమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. మంగళవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలో సంచలన విషయాలు ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు. పక్కా ప్రణాళికతో, వ్యవస్థీకృతంగా ఈ స్కామ్‌కు పాల్పడ్డారని, శ్రీవారి నైవేద్యానికి వాడే నెయ్యిని ప్రమాదకరమైన రసాయనాలు, జంతువుల కొవ్వుతో కల్తీ చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేవుడి విషయంలో జరిగిన ఈ మహా పాపంపై గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత తీసుకోకుండా, బుకాయించడం దుర్మార్గమని ఆయన వ్యాఖ్యానించారు.

నిబంధనల మార్పుతో మొదలైన కుట్ర

ఈ కుంభకోణానికి బీజం టెండర్ నిబంధనల మార్పుతోనే పడిందని చంద్రబాబు వివరించారు. తమకు అనుకూలమైన, అనర్హత ఉన్న సంస్థలకు కాంట్రాక్ట్ కట్టబెట్టేందుకు గత ప్రభుత్వం నిబంధనలను పూర్తిగా నీరుగార్చిందని ఆరోపించారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలనే నిబంధనను పూర్తిగా తొలగించారు. నెయ్యి తయారీలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించారు. డైరీల వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్ వంటి కీలక ప్రక్రియలకు పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ఈ మార్పులతో అర్హత లేని 'బోలే బాబా', 'వైష్ణవి డైరీ' వంటి షెల్ కంపెనీలకు నెయ్యి సరఫరా చేసే అవకాశం కల్పించారని సీఎం పేర్కొన్నారు.

జంతువుల కొవ్వు, డిటర్జెంట్లతో కల్తీ

సరఫరా చేసిన నెయ్యి అసలు నెయ్యే కాదని, అది రసాయనాల మిశ్రమమని సిట్ నివేదికలోని అంశాలను చంద్రబాబు ఉటంకించారు. నెయ్యి తయారీకి రిఫైన్డ్ పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను బేస్‌గా వాడారని తెలిపారు. రంగు కోసం 'బీటా కెరాటిన్', వాసన కోసం 'ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్', నురుగు కోసం డిటర్జెంట్లలో వాడే 'లబ్సా యాసిడ్' వంటి ప్రమాదకర రసాయనాలు వాడినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, 2024 జూలైలో వచ్చిన ఎన్డీబీ నివేదిక ప్రకారం నెయ్యిలో జంతువుల కొవ్వు (బీఫ్ టాలో) అవశేషాలు ఉన్నట్లు తేలిందని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు.

# రెండు బడ్జెట్లలో జర్నలిస్టులకు ఒక్క రూపాయి ఇవ్వలేదు

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి. హరీశ్ రావు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, వారిని చూస్తేనే విసుక్కుంటోందని ఆరోపించారు. ఇవాళ వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను ఇతర బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ తెచ్చామని, జర్నలిస్టులకు పూర్తి ఉచితంగా సేవలు అందించామని గుర్తుచేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జర్నలిస్టుల సంక్షేమం కోసం రూ.100 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బడ్జెట్లలో జర్నలిస్టులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ప్రశ్నించారు. రెండున్నరేళ్లలో ఒక్కరికైనా కొత్త అక్రిడిటేషన్ కార్డు ఇచ్చారా? అని ప్రభుత్వంపై హరీశ్ రావు ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా వెంటనే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగానే జర్నలిస్టుల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్‌కు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని, లేకపోతే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకంతో సమానంగా జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను కూడా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# 6 గ్యారంటీలు, 420 హామీల అమలు తేదీ ప్రకటించాలి

ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఏ రోజు నుంచి అధికార కాంగ్రెస్ అమలు చేస్తుందో..వాటికి ఎంత ఖర్చవుతుందో చెప్పి అములు తేదీని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. 'రాష్ట్రంలో అధికారానికి వచ్చి రెండున్నరేళ్లు దాటినా ఇచ్చిన హామీల్లో 10 శాతం కూడా అమలు చేయనందుకు సిగ్గనిపించడం లేదా సీఎం గారూ? డూప్లికేట్ గాంధీ కుటుంబానికి రూ.వెయ్యి కోట్లు పంపాలనే శ్రద్ధే తప్ప మీకు ప్రజా సమస్యలు పట్టవా'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.'రాష్ట్ర మంత్రివర్గంలో డూప్లికేట్ గాంధీ కుటుంబానికి పంపాల్సిన రూ.వెయ్యి కోట్ల నిధుల సేకరణపైనే చర్చ జరుపుతున్నారా'అని ఎద్దేవా చేశారు. డూప్లికేట్ గాంధీ కుటుంబానికి మూటలు పంపి పదవులు కాపాడుకోవాలనే తాపత్రయమే తప్ప 6 గ్యారంటీల అమలుపై ఎన్నడైనా చర్చించారా అని సోమవారం ఒక ప్రకటనలో నిలదీశారు. ఆరు గ్యారంటీల అమలుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆధ్వర్యంలో ఉద్యమించి హామీలను పూర్తిచేసేలా ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని హెచ్చరించారు.

# స్టిక్కర్లపై ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంలో లేదు

శ్రీకాకుళం జిల్లాలో ప్రబలిన డయేరియా బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గత 20 నెలల కూటమి పాలనలో ప్రజారోగ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు ప్రజలకు శాపంలా మారాయని మండిపడ్డారు.అతిసార వ్యాధితో జిల్లాలో నలుగురు ప్రాణాలు కోల్పోతే, ప్రభుత్వం మాత్రం కేవలం ఒకరు లేదా ఇద్దరే చనిపోయారని అబద్ధపు లెక్కలు చెబుతోందని ధర్మాన ఆరోపించారు. "వాంతులు, విరోచనాలతో ప్రజలు అల్లాడుతుంటే, సహాయం చేయాల్సింది పోయి పోస్టుమార్టం నివేదికలంటూ కాలయాపన చేస్తున్నారు. గత డిసెంబర్‌లోనూ బలగ ప్రాంతంలో ఇలాగే డయేరియా విజృంభించినా ప్రభుత్వం పాఠాలు నేర్చుకోలేదు. ప్రస్తుతం 100 మందికి పైగా రోగులు ఆసుపత్రుల పాలయ్యారు. మంచి ప్రభుత్వం అని స్టిక్కర్లు వేసుకోవడంపై ఉన్న శ్రద్ధ, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో లేదు" అని ధ్వజమెత్తారు.

అఖండ భూమి

గురువారం 26-02-2026

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రశ్నాపత్రాల భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ, విద్యార్థుల హాజరు శాతం,హాల్ టికెట్ల తనిఖీ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, మాల్ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు తీసుకురాకుండా చూడాలని, సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి , తహసిల్దార్ హిమబిందు, ప్రిన్సిపల్, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అబ్ఆపనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. బుధవారం రాజం పేట మండలం కొండాపూర్ లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న సంబంధిత గ్రామాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనుల తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంటిని నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా లబ్ధిదారులకు గృహప్రవేశం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా పనులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం లభ్యమయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## అత్యవసర వైద్య సేవలపై కఠిన తనిఖీ

మండల కేంద్రంలో 108 వాహన పరిశీలన



**గండీడ్. ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలో బుధవారం అత్యవసర వైద్య సేవల పనితీరుపై అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆడిటర్ కిషోర్, ఉమ్మడి జిల్లా కార్యక్రమాల నిర్వహణ అధికారి రవి కలిసి 108 అత్యవసర వైద్య వాహనాన్ని సమగ్రంగా పరిశీలించారు. వాహనంలో ఉన్న ప్రాణరక్షక పరికరాలు, ఆక్సిజన్ సిలిండర్లు, గుండె స్పందన పరీక్షా యంత్రాలు, రక్తపోటు కొలిచే పరికరాలు, అత్యవసర మందుల నిల్వలను ఒక్కొక్కటిగా తనిఖీ చేసి సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క క్షణం ఆలస్యం ప్రాణాలకు ముప్పు కలిగించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ప్రమాదాలు, గుండెపోటు, గర్భిణీల అత్యవసర పరిస్థితులు వంటి సందర్భాల్లో వెంటనే స్పందించి బాధితులను సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించే విధంగా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉండాలని సూచించారు. వాహనంలోని పరికరాలు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేసేలా తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 వాహనాల ద్వారా ప్రజలకు వేగవంతమైన వైద్య సహాయం అందుతున్నదని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి దూర ప్రాంతాల వరకు ప్రతి పిలుపుకూ స్పందిస్తూ నిరంతర సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరూ అత్యవసర సమయాల్లో ఈ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధికారి సి. ఉదయ్ కుమార్, అత్యవసర వైద్య సిబ్బంది శ్రీశైలం, వాహన నడిపేవారు అక్బర్ తదితరులు పాల్గొన్నారు. అత్యవసర వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించబోమని అధికారులు స్పష్టం చేశారు.

## పచ్చవ్‌కుంట తండాలో పండుగ వాతావరణం

భక్తి నాదాల్లో బంగారు మైసమ్మ ప్రతిష్టాపన



**చౌడాపూర్. ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** చౌడాపూర్ మండల పరిధిలోని పచ్చవ్‌కుంట తండాలో శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. తండా అంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. తెల్లవారుజామున నుంచే వేదమంత్రాల నినాదాల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి అమ్మవారిని ప్రతిష్టించారు. గ్రామ ప్రజల ఐకమత్యంతో ఆలయ నిర్మాణం పూర్తికావడం విశేషంగా నిలిచింది. మహిళలు హారతులు పట్టి అమ్మవారిని ప్రార్థించగా, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో శాంతి, సుభిక్షాలు నెలకొని ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తండా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం అన్నదానాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

**ఈ కార్యక్రమంలో:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్, స్థానిక సర్పంచ్ సవిత రాజు, చౌడాపూర్ సర్పంచ్ నవీన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్, మండల యువ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల్, నాయకులు మణికంఠ, నరేష్, బాలరాజ్, నర్సిములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారి పునర్విక వైద్యం కోసం పి.ఎం సహాయ నిధి నుండి రూ.50 లక్షలు ఆర్థిక సహాయం మంజూరు చేయించిన.!!

నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పట్టణం బొమ్మల సత్రం లోని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి ఎం.పీ కార్యాలయంలో ఇటీవల నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి నిర్వహించిన ప్రజా దర్బార్‌లో చిన్నారి పునర్విక తల్లితండ్రులు తమ కుమార్తె అరుదైన వ్యాధితో బాధపడుతుందని,వైద్యం కోసం సహాయం కోరుతూ నా దృష్టికి తీసుకువచ్చారనీ.వారి ఆవేదనను విని వెంటనే స్పందించి,పునర్వికకు అవసరమైన వైద్య సహాయం తప్పకుండా అందిస్తామని భరోసా ఇచ్చాననీ,నా ప్రయత్నాల ఫలితంగా పునర్విక చికిత్స కోసం ప్రధాని సహాయ నిధి (పీఎం రిలీఫ్ ఫండ్) నుంచి రూ.50 లక్షల ఆర్థిక సహాయం మంజూరైందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి బుధవారం అన్నారు.ఇది పునర్విక కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చే విషయమని,ఈ సహాయం సాధ్యమయ్యేలా సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి,ముఖ్యంగా కేంద్ర వైద్యశాఖ మంత్రి జేపీ నడ్డాకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని.ప్రజల ఆరోగ్యం నా మొదటి బాధ్యత అంటూ చిన్నారి పునర్విక త్వరగా కోలుకుని ఆరోగ్యంగా జీవించాలనే ఆకాంక్షతో,ఆమె కుటుంబానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి భరోసా ఇచ్చారు.

## మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల జ్యోతి

హన్వాడ--కొత్తపేటలో గృహప్రవేశాలు ఘనంగా

"డబుల్ బెడ్రూం పేరుతో మోసం... ఇందిరమ్మ ఇళ్లతో నిజమైన సంక్షేమం" -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**హన్వాడ. ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హన్వాడ మండలం హన్వాడ, కొత్తపేట గ్రామాల్లో పేదల స్వంత ఇంటి కల సాకారం అవుతున్న దృశ్యాలు కనువిందు చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మితమైన గృహాల గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులతో కలిసి ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. "ప్రజా ప్రభుత్వం పేదల కోసం నిజమైన సంక్షేమాన్ని అమలు చేస్తోంది. స్వంత ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా గూడు కల్పించడమే మా ప్రభుత్వ ధ్యేయం" అని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల ఎన్నో సంవత్సరాల కల నేడు నిజమవుతోందని ఆయన అన్నారు. "ఏ గ్రామాన్ని చూసినా నాడు ఇందిరా గాంధీ ఇచ్చిన లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికీ ప్రజలకు ఆశ్రయంగా నిలిచాయి. అదే స్ఫూర్తితో ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం" అని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులను పూర్తి పారదర్శకతతో ఎంపిక చేసి, మధ్యవర్తులు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోనే నిధులు జమ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గూడు లేని కుటుంబాలకు భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవం కల్పించడమే ఈ పథకం లక్ష్యమని, ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించే వరకు తన కృషి ఆగదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధరాం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, సర్పంచ్ ఇస్నత్ సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాములు, మైనారిటీ అధ్యక్షుడు షబ్బీర్ హుసేన్, బొక్కి రాములు, శేఖర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, గ్రామ అధ్యక్షులు తిరుపతయ్య, మల్లయ్య, రాజేష్, చెన్నప్ప వెంకటేష్, యేసుదాస్, మహబూబ్‌నగర్ కార్పొరేటర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయంలో అసహ్యకర దృశ్యాలు... కార్యాలయ గదిలోనే ఉమ్మివేత!

మహమ్మదాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాల బాలుర విభాగంలో నిర్లక్ష్యం బహిర్గతం -- ఉపాధ్యాయులు, గ్రామస్తుల ఆగ్రహం



**మహమ్మదాబాద్. ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** మహమ్మదాబాద్ మండల పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాల బాలుర విభాగంలో వెలుగుచూసిన నిర్లక్ష్యం స్థానికులను కలచివేసింది. విద్యార్థులకు సంస్కారం, పరిశుభ్రత బోధించే విద్యాలయంలోనే అసహ్యకర పరిస్థితులు నెలకొనడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. పాఠశాల కార్యాలయ గదిలో పాన్ పరాగ్ నమిలిన కొందరు అక్కడికక్కడే ఉమ్మివేయడంతో గది మూలలు, మెజాల అంచులు, నేలపై ఎర్రటి మరకలు కనిపిస్తున్నాయి. కిటికీలకు అద్దాలు లేకపోవడంతో గది లోపలికి ఎవరైనా సులభంగా ప్రవేశించే పరిస్థితి నెలకొంది. రాత్రివేళల్లో పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉదయం గమనించిన ఉపాధ్యాయులు షాక్**

ఉదయం విధులకు వచ్చిన ఉపాధ్యాయులు కార్యాలయ గదిలోని దృశ్యాలు చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. విద్యాలయం పవిత్ర స్థలం అని, అక్కడే ఇలాంటి చర్యలు జరగడం బాధాకరమని మండిపడ్డారు. పరిశుభ్రత గురించి విద్యార్థులకు బోధించే స్థలంలోనే ఈ తరహా ఘటనలు చోటుచేసుకోవడం అనర్థమని పేర్కొన్నారు.

**భద్రతా లోపాలపై ప్రశ్నలు**

కిటికీలకు అద్దాలు లేకపోవడం, గదులకు బలమైన తాళాలు లేకపోవడం, రాత్రి పహారా లేకపోవడం వంటి అంశాలపై ఉపాధ్యాయులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. విద్యాసంస్థలో కనీస భద్రతా చర్యలు లేకపోతే ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామస్తుల ఆగ్రహం**

ఈ ఘటనపై గ్రామస్తులు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ముందే ఇలాంటి దృశ్యాలు కనిపించడం సిగ్గుచేటని అభిప్రాయపడుతున్నారు. విద్యాసంస్థల పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టమవుతోందని విమర్శిస్తున్నారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

కార్యాలయ గదిని పూర్తిగా శుభ్రపరచి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, కిటికీలకు వెంటనే అద్దాలు అమర్చాలని, రాత్రి పహారా ఏర్పాటు చేయాలని సిబ్బంది, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు. విద్యాసంస్థ అంటే కేవలం బోధన స్థలం మాత్రమే కాదు... విలువల నిలయం కూడా. అలాంటి చోటే నిర్లక్ష్యం బహిర్గతం కావడం విచారకరం. అధికారులు వెంటనే స్పందించి పాఠశాల ప్రతిష్టను కాపాడుతారా? అన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.

## రోడ్డు భద్రతే జీవ భద్రత

మద్యం డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల కఠిన హెచ్చరిక అవగాహన కార్యక్రమం







**మహబూబ్‌నగర్. ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ శిక్షణ కేంద్రంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులు, మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడిన వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ప్రమాదాల తీవ్రతను వివరించారు. రోడ్డు ప్రమాదాలపై దృశ్యాలను ప్రదర్శిస్తూ, ఒక్క క్షణ నిర్లక్ష్యం ఎలా ప్రాణాంతకమవుతుందో స్పష్టంగా చాటి చెప్పారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం అంటే ప్రాణాలతో ఆటలాడడమే. మద్యం సేవించినప్పుడు నిర్ణయ సామర్థ్యం తగ్గిపోతుంది. ప్రమాదాలు తప్పవు" అని హెచ్చరించారు. హెల్మెట్, సీట్ బెల్టులు అలంకారాలు కాదని, అవి ప్రాణరక్షణ కవచాలని స్పష్టం చేశారు. అధిక వేగం ప్రాణాలకు ముప్పని, వేగ నియంత్రణ ప్రతి డ్రైవర్ బాధ్యత అని సూచించారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని, ట్రాఫిక్ సంకేతాలు, రోడ్డు గుర్తులు ప్రజల భద్రత కోసమే రూపొందించబడ్డాయని తెలిపారు. ప్రమాదం జరిగిన తరువాత కుటుంబాలు పడే మానసిక, ఆర్థిక కష్టాలను గుర్తు చేస్తూ, "కుటుంబం మనపై ఆధారపడి ఉందనే బాధ్యతతో వాహనం నడపాలి" అని హితవు పలికారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సహకారం అవసరమని పేర్కొన్నారు. "సురక్షిత ప్రయాణం -- కుటుంబ సంతోషం" అనే సందేశాన్ని అందరికీ చేర్చాలని అధికారులు పిలుపునిచ్చారు. చివరగా, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## మూడు నిమిషాల తేడా... పరీక్ష గాలిలో కలిసే పరిస్థితి!

మహమ్మదాబాద్‌లో కస్తూరిబా విద్యార్థుల పరుగు -- క్షణక్షణం ఉత్కంఠ





**మహమ్మదాబాద్. ఫిబ్రవరి 25. అఖండ భూమి న్యూస్ :** మహమ్మదాబాద్ మండల కేంద్రంలో బుధవారం ఉదయం క్షణక్షణం ఉత్కంఠ భరిత వాతావరణం నెలకొంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం వద్ద గడియారం ముల్లు 9 గంటలు దాటుతుండగా, కస్తూరిబా విద్యాలయానికి చెందిన పలువురు విద్యార్థులు కేంద్రానికి చేరుకోవడం ఆలస్యమైంది. నిర్ణీత సమయం దాటి మూడు నిమిషాలకు గేటు వద్దకు చేరుకోవడంతో ఒక్కసారిగా అక్కడ ఆందోళన పరిస్థితి నెలకొంది. "మూడు నిమిషాలే ఆలస్యం... కానీ జీవితానికో ఏడాది నష్టం!" అనే భయం విద్యార్థుల ముఖాల్లో స్పష్టంగా కనిపించింది. కొందరు పరుగులు తీసుకుంటూ గేటు వద్దకు చేరుకోగా, మరికొందరు చెమటోడ్చుకుంటూ హాల్ టికెట్లు చేతబట్టి లోపలికి అనుమతి ఇవ్వాలంటూ వేడుకున్నారు. పరీక్షా నియమావళి ప్రకారం నిర్ణీత సమయం తర్వాత ప్రవేశం నిలిపివేస్తారని తెలిసి విద్యార్థులు తీవ్ర కలవరానికి గురయ్యారు. పరీక్షా కేంద్రం బయట తల్లిదండ్రులు గడియారం వైపు చూస్తూ గుండెల్లో దడతో నిలబడ్డారు. "పరీక్ష మిస్ అయితే మా పిల్లల భవిష్యత్తు ఏం అవుతుంది?" అనే ఆందోళన వారిని పట్టిపీడించింది. కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు కేంద్ర సిబ్బందితో మాట్లాడి పరిస్థితిని వివరించారు. విద్యార్థులు దూర ప్రాంతం నుంచి వస్తుండటం, రవాణా సౌకర్యం ఆలస్యం కావడం వల్ల సమయానికి చేరుకోలేకపోయారని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు పరిస్థితిని సమీక్షించారు. మూడు నిమిషాల ఆలస్యమే అయినా, పరీక్షకు అనుమతి ఇవ్వకపోతే ఒక సంవత్సరం వృథా అయ్యే ప్రమాదం ఉందని గుర్తించారు. చివరికి మానవతా దృక్పథంతో ప్రవేశానికి అనుమతి ఇవ్వడంతో అక్కడున్న వారంతా ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థులు వెంటనే తమ తమ గదుల్లోకి వెళ్లి పరీక్ష రాయడం ప్రారంభించారు. ఆలస్యానికి కారణంగా రవాణా సమస్యలే ఉన్నాయని విద్యార్థులు తెలిపారు. కస్తూరిబా పాఠశాల నుంచి పరీక్షా కేంద్రానికి రావడానికి ఏర్పాటు చేసిన వాహనం ఆలస్యంగా రావడంతో సమయానికి చేరుకోలేకపోయామని చెప్పారు. "మూడు నిమిషాల వల్ల మా ఏడాది వృథా అవుతుందేమో అనిపించింది" అని కొందరు విద్యార్థులు భావోద్వేగంతో తెలిపారు. ఈ ఘటన సమయపాలన ప్రాధాన్యతను మరోసారి గుర్తు చేసింది. పరీక్షల వంటి కీలక సందర్భాల్లో చివరి నిమిషం వరకూ వేచి ఉండకుండా ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. అదే సమయంలో రవాణా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉండకూడదని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. మూడు నిమిషాల తేడా ఎంతటి ఉత్కంఠను సృష్టించగలదో మహమ్మదాబాద్‌లో బుధవారం ఉదయం ప్రత్యక్షంగా కనిపించింది. క్షణాల వ్యవధిలోనే గుండెల్లో గుబులు పుట్టించిన ఆ ఉదయం చివరికి ఉపశమనంగా మారింది. విద్యార్థుల భవిష్యత్తు కాపాడబడటంతో అందరి ముఖాల్లో సంతృప్తి మెదిలింది.

అఖండ భూమి

గురువారం 26-02-2026

# బాల్యవివాహాల చట్టరీత్యా నేరం

## సీడ్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ నాగమణి.



**జి .మాడుగుల ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** మండలంలో వనలభ, కె కోడాపల్లి, నుర్మతి, కులపాడు, మద్దుల బంధ, జి కొత్తూరు . , సింగర్భ గ్రామాల్లో సొసైటి ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ (సీడ్) ఆ చేకూడా ధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా ప్రచార రథం ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు బాల్యవివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలు వివరించారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల బాలికలకు వివాహం జరిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఒ.నెం.31, 39 ప్రకారం బాల్యవివాహాలకు మద్దతు ఇచ్చిన వారిపై కూడా తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటారని అధికారులు హెచ్చరించారు. బాల్యవివాహం ఒక సామాజిక అనర్థమని, ఇది బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బాల్యవివాహాల నిరోధానికి గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువత కలసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే మహిళలకు ఆపదలో ఉన్నట్లయితే వెంటనే 1098, 112, 181 ఈ టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయవలసిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీడ్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ నాగమణి మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. సి.ఎస్.డబ్ల్యు ఈశ్వరి, రావణకుమారి, ప్రసాద్, బాల్యవివాహాల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. గ్రామపెద్దలు సచివాలయం సిబ్బంది, స్కూల్ టీచర్స్, హెల్త్ డిపార్ట్మెంట్ మరియు అంగనవాడి వర్కర్స్ ఈ అవగాహన ర్యాలీలో పాల్గొని గ్రామస్తులకు సమాచార పత్రాలు పంపిణీ చేశారు.

# మిద్దె కూలి వృద్ధురాలి మృతికి నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి సంతాపం..!!

## మృతురాలి కుటుంబంకు తక్షణ దహన సంస్కారంకు రూ.10 వేల ఆర్థిక సహాయం..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామం కురువపేటలో మట్టి మిద్దె కూలి మృతి చెందిన జి.లక్ష్మిదేవమ్మకు నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి సంతాపం,మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలిపారు.మృతురాలి కుటుంబానికి తక్షణ దహన సంస్కారం కోసం బుధవారం రూ.10 వేల నగదు నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి ద్వారా మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు అందజేశారు.మంగళ వారం సాయంత్రం కొణిదెల గ్రామంలోని కురువ పేటలో జిలాని బాషా అనే వ్యక్తి మట్టి మిద్దెలో పిండి గిర్ని నిర్వ హించేందుకు గ్రంథే.లక్ష్మిదేవమ్మ (80),కురువ సాలమ్మ మరో ఇద్దరు మహిళలు గిర్ని వద్దకు వెళ్లారనీ,గిర్ని ఆడుతుండగా మిద్దె పై కప్పు మట్టి రాలుతున్నట్లు శబ్ధం వస్తుండటంతో ఇద్దరు మహిళలు,జిలానీబాషా బయట చూసేందుకు వెళుతుండగా ఒక్కసారిగా కూలిందని.దీంతో లక్ష్మిదేవమ్మకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చెప్పారని టీ.డీ.పీ నాయకులు,మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు వివరించారు.సాలమ్మ అనే మహిళ చేతికి తీవ్రగాయం కావడంతో నందికొట్కూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారన్నారు.బాధితులకు నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి తరుపున నాగేశ్వరావుతోపాటు,బంగారు వెంకటేశ్వరఆచారి,గుణశేఖర్ రెడ్డి,కొణిదెల మాజీ సర్పంచ్ శివన్న,మద్దిలేటిలు మృతురాలు ఇంటికి వెళ్లి పార్థవదేహానికి నివాళు లు అర్పించి,సానుభూతి తెలిపి,ఆ కుటుంబ సభ్యులకు నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి పంపిన రూ.10 వేల నగదు అందించారు.

# మైనారిటీ బాలికల పాఠశాల పూర్తైతే..

# బాలికా విద్యకు పరిపూర్ణ న్యాయం : ప్రత్తిపాటి

నియోజవకర్గంలో మైనారిటీల ప్రాబల్యం అధికం

గుంటూరు తూర్పు తర్వాత చిలకలూరిపేటలోనే మైనారిటీలు అధికంగా ఉన్నారు

చంద్రబాబు హయాంలోనే మైనారిటీ సంక్షేమానికి అధిక నిధులు


2018లో నిర్మించతలపెట్టిన మైనారిటీ బాలికల పాఠశాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలి

మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఫరూక్, విద్యాశాఖ మంత్రి లోకేశ్ లు మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపాలి

సభా మర్యాదలు, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించాలన్న మంత్రి లోకేశ్ నిర్ణయం అద్భుతం

శాసనసభలో మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** చిలకలూరిపేటలో తన రాజకీయ ప్రస్థానం వెనకున్న మైనారిటీ సోదర, సోదరీమణుల పాత్రను తానెన్నటికీ మర్చిపోలేనని, రాజకీయాల్లో తన మొదటి అడుగు వేసినప్పటి నుంచి వారు తనపై నమ్మకముంచి, ఎంతగానో ప్రోత్సహించి, ప్రతి ఎన్నికలో అండగా నిలిచారు.. నిలుస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.బుధవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మైనారిటీ సంక్షేమం అన్న అంశంపై మాట్లాడుతూ.. ముస్లిం మైనారిటీల సంక్షేమం.. అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం.. విద్య, ఉపాధి అవకాశాల్లో అన్నివర్గాలకు ధీటుగా మైనారిటీలను సమానంగా ప్రోత్సహిస్తూ. నిజమైన ప్రగతి దిశగా సాగుతోందన్నారు.

**మైనారిటీ పాఠశాలను గత పాలకులు విస్మరించారు.**

నియోజకవర్గ కేంద్రంలో 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో నిర్మించతలపెట్టిన ముస్లిం మైనారిటీ బాలికల విద్యాలయ నిర్మాణాన్ని గత పాలకులు విస్మరించారని, దాంతో మైనారిటీ వర్గాలకు మేలు చేయాలనుకున్న టీడీపీ లక్ష్యం నెరవేరలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీల సంక్షేమాన్ని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించందని, దానికి ఉదాహరణ చిలకలూరిపేట నియోజకవర్గమేనని ప్రత్తిపాటి చెప్పారు.

**మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంపై మంత్రి లోకేశ్ ప్రత్యేక చొరవ**

చంద్రబాబు హయాంలోనే మైనారిటీల సంక్షేమానికి అధిక నిధులు కేటాయిస్తున్నారని, ఆయా వర్గాలపై ఆయనకున్న ప్రేమాభిమానాలకు ఇదే నిదర్శనమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ఆనాడు రూ.18 కోట్లు కేటాయించడం జరిగిందని, దానిలో కేంద్రవాటా 60 శాతముంటే, రాష్ట్రప్రభుత్వ వాటా 40శాతం ఉందన్నారు. ముస్లిం మైనారిటీలు 50వేలకు పైగా ఉన్న చిలకలూరిపేట నియోజకవర్గంలో ఆ వర్గం బాలికలకోసం ప్రత్యేకంగా నిర్మించే విద్యాలయం పూర్తైతే బాలికవిద్యకు పరిపూర్ణ న్యాయం చేసినట్టు అవుతుందన్నారు. 1000 మంది సామర్థ్యంతో 2018లో నిర్మించతలపెట్టిన మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం అర్ధంతరంగా ఆగిపోవడం బాధాకరమన్నారు. సమస్యను గుర్తించి సకాలంలో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పూర్తిచేసేందుకు మైనారిటీ, విద్యాశాఖల మంత్రులు ఫరూక్, లోకేశ్ లు ప్రత్యేక చొరవచూపాలని ప్రత్తిపాటి సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. పాఠశాల నిర్మాణ ప్రారంభంతో మంత్రులు ఇరువురూ మైనారిటీలకు రంజాన్ మాస ప్రత్యే కానుక అందించాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. బడ్జెట్ నిధుల నుంచి పాఠశాల నిర్మాణానికి ప్రత్యేక ఫండ్ కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**రేపటి పౌరులతో ఉల్లాసంగా గడిపిన మాజీమంత్రి...**

శాసనసభ కార్యకలాపాలపై చిన్నారులకు అవగాహన కల్పించాలన్న మంత్రి లోకేశ్ నిర్ణయం నిజంగా అద్భుతమని, స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో విద్యార్థులకు సభా మర్యాదలు, సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. బుధవారం జరిగే అసెంబ్లీ సమావేశాలు తిలకించడానికి విచ్చేసిన యడ్లపాడు మండలం లింగారావుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, క్రోసూరు మండలం అచ్చంపేట పాఠశాల విద్యార్థులతో ప్రత్తిపాటి ఉల్లాసంగా గడిపారు. అసెంబ్లీ చూడటం ఎలా ఉందని, ఏం నేర్చుకున్నారని విద్యార్థినీ, విద్యార్థులను ప్రత్తిపాటి ప్రశ్నించారు. వారిచ్చిన సమాధానాలపై సంతోషం వ్యక్తం చేసిన ఆయన, మాజీమంత్రి పితాని సత్యనారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లతో కలిసి విద్యార్థినీ, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారుల కోరిక మేరకు శాసనసభ్యులు వారితో కలిసి ఫోటోలు దిగారు.

# గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలి ఎంపీపీ అంజమ్మ




**మాచవరం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులతో పాటు అధికారులందరూ కలిసికట్టుగా పనిచేయాలని మాచవరం మండలం ఎంపీపీ కొక్కెర అంజమ్మ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ అంజమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు ఈ గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. మాచవరం ఎంపీపీగా ఒక బీసీ మహిళకు కేటాయించటం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. అలాగే పంచాయతీ రాజ్ ఏఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ కోటి 20 లక్షల రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అంచనాలు తయారు చేశామన్నారు మండల వ్యవసాయ అధికారి రామమ్మ మాట్లాడుతూ రైతులకు ఈపాస్ ద్వారా పేర్లు నమోదు చేసుకుంటేనే తమ పండించిన పంటకు ఆయా కేంద్రాల్లో అమ్ముకునే హక్కు ఉంటుందన్నారు రైతులు పూర్తిస్థాయిలో వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని వ్యవసాయ రంగంలో ప్రస్తుతం అధిక లాభాలు గడిస్తున్నారు. ఎంపీడీవో విష్ణు చిరంజీవి మాట్లాడుతూ గ్రామాల్లో కోతులు కుక్కల బెడద ఎక్కువగా ఉందని వీటి దాడితో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు ఆయా గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులు రానున్న వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు లేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు సమ్మతిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి మండల కో ఆప్షన్ సభ్యులు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం కు ఘన స్వాగతం పలికిన...గూడూరి ఎరిక్షన్



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలోని దోర్నాల మండలం గంటావానిపల్లి దగ్గర వెలిగొండ ప్రాజెక్టు సందర్శన,ఫిడర్ కెనాల్ శంఖుస్థాపన కార్యక్రమానికి బుధవారం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ ఘన స్వాగతం పలికారు.అనంతరం 1996వ సంవత్సరంలో అప్పుడు కూడా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన మధురజ్ఞాపకాన్ని ఎరిక్షన్ బాబు గుర్తు చేశారు.వెలుగొండ ప్రాజక్ట్ నిర్మాణ ప్రదాత,మరల సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోనే పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 2026-27 సంవత్సరానికి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ



**అఖండ భూమి (25/ఫిబ్రవరి)** బ్యూరో మధు నంద్యాల న్యూస్: జిల్లా కలెక్టర్ ఒ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ శ్రీమతి రాజకుమారి గణియా నంద్యాల, ఫిబ్రవరి 25 2026 -27 సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జి. రాజకుమారి బుధవారం కలెక్టర్ ఛాంబర్లో అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశంలో ఆమోదం పొందిన మొత్తం 508 మంది పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న మిగిలిన పాత్రికేయుల అర్హతలను పరిశీలించి, తదుపరి కమిటీ సమావేశంలో వారికి కూడా మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. మొదటి జాబితాలో ఆమోదం పొందిన పాత్రికేయులు సంబంధిత డీఐపీఆర్ఓ కార్యాలయం నుండి తమ అక్రిడిటేషన్ కార్డులను స్వీకరించి, ప్రభుత్వం కల్పించిన ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐపీఆర్ఓ, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన మాజీ కౌన్సిలర్



**ఆలేరు ఫిబ్రవరి 25.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ చైర్మెన్ గా ఎన్నికైన బీజాని బాలమణి భాస్కర్ ను బుధవారం నాడు ఆలేరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం తమవంతు సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు.

# జనవాణి రైతుల భూసమస్యలపై వినతుల వెల్లువ

## పరిష్కారానికి కృషి చేస్తానన్న సూరి చంద్ర



**నాతవరం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండల వ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా నాతవరం తహశీల్దార్ కార్యాలయంలో గతంలో కంప్యూటర్ ఆపరేటర్లుగా ప్రైవేటు వ్యక్తులను పెట్టుకొని వెబ్ లాండ్ లో ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోయినా వారి ఇష్టానుసారంగా భూబదలాయింపు చేశారని, దీంతో మండలంలో సుమారు 150 మంది నుంచి 200 మంది రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారసత్వంగా డాక్యుమెంట్లు ఉన్నా వేరొకరి పేరు మీద భూబదలాయింపు చేయడం వల్ల ఎన్నో అవస్థలు పడాల్సి వస్తుందని సూర్యచంద్ర ముందు రైతులు వాపోయారు. భూబదలాయింపులు చేసుకున్న వారు ప్రైవేటు బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటున్నారని, అలాగే వేరొకరికి విక్రయాలు జరుపుతున్నారని దీనిపై న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన సూర్యచంద్ర దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే రీ సర్వేలో తప్పులు, పింఛన్లు, విద్యుత్ వంటి సమస్యలపై మొత్తం 12 ఫిర్యాదులు వచ్చాయని సూర్యచంద్ర తెలిపారు. జనవాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు న్యాయం చేయడం తమ లక్ష్యమని, జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సూర్యచంద్ర పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రామసముద్రం మిట్టపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది







త్రిపురాంతకం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్): త్రిపురాంతకం మండలంలోని రామసముద్రం మరియు మిట్టపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బడే. సంగమేశ్వర రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బడే. సంఘమేశ్వర రెడ్డి మాట్లాడుతూ రబి కాలంలో పంట వేసిన ప్రతి రైతు తమ పంటను గ్రామ వ్యవసాయ సహాయకుడు చేత నమోదు చేయించుకోవాలని ఈరోజు చివరి తేదీ అనీ తెలియజేశారు. అలాగే మొక్క జొన్న పంటలు లను పరిశీలించి పంటల లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. అలాగే ఖరీఫ్ లో కంది పంట వేసిన రైతులు రైతు సేవా కేంద్రంలో సీఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి అని అప్పుడు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటా కి 8000/-తో త్రిపురాంతకం సొసైటీ లో అమ్ముకోవచ్చు అని తెలియజేసారు. అలాగే ఏపీ ఎఫ్ ఆర్ పోర్టల్ నందు ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, అప్పుడు మాత్రమే రైతుకి యూనిక్ ఐడి వస్తుందని, పీఎం కిసాన్ నగదు జమ కావటానికి అర్హులు అవుతారని తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వి ఏ ఏ లు మస్తాన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వేదికపై మరో మారు అడుగుపెట్టనున్న నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** భారతదేశం-జర్మనీ దేశం పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యురాలిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్.బైరెడ్డి.శబరి నియమితులయ్యారు.దీంతో అంతర్జాతీయ వేదికపై ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మరో మారు అడుగుపెట్టనున్నారు.ఈ సందర్భంగా బుధవారం ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికపై దేశ సేవ చేసే ఈ గొప్ప అవకాశం నాకు రావడం చాలా ఆనందంగా,గర్వంగా ఉందని.భారతదేశం-జర్మనీ దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో,రెండు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం సార్థకమైన పార్లమెంటరీ సహకారం అందించడంలో నేను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆమె చెప్పారు.భారతదేశం పక్షాన జర్మనీ దేశం టూర్ కు తనను ఎంపిక చేసిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర.మోడీ,భారత పార్లమెంట్ లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా,ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి చెప్పారు.

# వికలాంగ బాలుడికి వీల్చైర్ అందజేత



**జి.మాడుగుల ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం వంజరి పంచాయతీ పరిధిలోని గొందిమెలకు గ్రామంకు చెందిన వంజరి రాంబాబు, సత్యవతి దంపతుల కుమారుడు శరత్ నాయుడు(6) వికలాంగుడిగా ఇబ్బందులు పడుతున్నాడని అదే గ్రామానికి చెందిన అప్పారావు సమాచారం అందించడంతో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు వెంటనే స్పందించారు. సరదా స్కూల్ పూర్వ విద్యార్థుల ట్రస్ట్ అందించిన వీల్చైర్ను బాలుడి ఇంటికి వెళ్లి అందజేశారు. అదనంగా ఒక జత బట్టలు, రూ.500 ఆర్థిక సహాయం కూడా అందించారు. వీల్చైర్ అందడంతో బాలుడు సులభంగా సంచరించగలడని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు టి. మల్లేష్, ప్రతినిధులు సత్యనారాయణ, శివ, గాసి, రాంబాబు, స్థానిక ఉపాధ్యాయుడు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. అవసరమైన వారికి తక్షణ సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

అఖండ భూమి
గురువారం 26-02-2026

# రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు బ్లూప్రింట్





ఈ ఏడాది జూలైకి వెలిగొండ తొలిదశ పూర్తి చేసి నీళ్లు

మార్కాపురం జిల్లాతో దశాబ్దాల కల సాకారం.. రూ.50 కోట్లతో కలక్టరేట్

జిల్లా ఏర్పడ్డాక తొలిసారి వెళ్లిన ముఖ్యమంత్రికి అపూర్వ స్వాగతం

గత పాలకులు ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమిచ్చేశారు

వెలిగొండపై వైసీపీ డ్రామాలను ఎండగట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు

రూ.456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులకు సీఎం శంకుస్థాపన

మార్కాపురం జిల్లా కళ, వెలిగొండ కళకళ బహిరంగ సభా వేదికలో సీఎం

**మార్కాపురం,ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** ఈ ఏడాది జూలై నాటికి వెలిగొండ తొలిదశ పూర్తిచేసి మార్కాపురం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకుడిలా ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ రిబ్బన్ కటింగ్లు చేసి దొంగ నాటకాలు ఆడటం తమకు చేతకాదని సీఎం వ్యాఖ్యానించారు. వెనుకబాటుకు గురైన మార్కాపురం ప్రాంతాన్ని కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని సీఎం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతీ ఎకరాకూ నీరివ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. దీనికోసం విశ్రాంత ఇంజనీర్లతో ఓ బృందాన్ని వేసి అధ్యయనం చేయిస్తామని తెలిపారు. ప్రతీ ఎకరాకూ సాగునీరు ఇచ్చే అంశంపై బ్లూ ప్రింట్ తయారు చేస్తామని అన్నారు. మార్కాపురం జిల్లా దోర్నాల మండలం గంటవాని పల్లెలో రూ.456 కోట్లతో వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రైతులతో కలిసి పనులను పరిశీలించారు. అనంతరం మార్కాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ...'గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేటు ఇచ్చారు. అరకు మొదలుకొని ప్రకాశం వరకూ మంచి విజయం అందించారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం, మదనపల్లి, పోలవరం ప్రాంతాలను జిల్లాలు చేస్తానని మాట ఇచ్చి ఇప్పుడు నిలబెట్టుకున్నాను. ఇక్కడి ప్రజలు 150 కిలోమీటర్లు ప్రయాణించి ఒంగోలు కు వెళ్లాల్సిన పని లేకుండా మార్కాపురాన్ని జిల్లా చేశాను. అన్యాయం జరిగిన మదనపల్లికి న్యాయం చేశా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

శంకుస్థాపనతో పాటు ప్రారంభించే అవకాశం నాకే వచ్చింది

1996,మార్చి 5న ఈ ప్రాంతంలో నేను పర్యటించినప్పుడు ప్రజల కష్టాలు కళ్లారా చూశాను. శ్రీశైలం నుంచి నీరివ్వమని ఇక్కడి ప్రజలు నన్ను కోరారు. ఆనాడు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాం. భగవంతుడు మళ్లీ నాకే అవకాశం ఇచ్చాడు. వెలుగొండను పూర్తి చేసి మీ జీవితాల్లో వెలుగులు తెస్తాను. రైతులను ఆదుకుంటాం. 2014-2019లో ప్రాజెక్టు పనులు పరుగులు పెట్టించాం. ఈ ప్రాజెక్టు ద్వారా 4.35 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యం. దీని వల్ల గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలకే కాకుండా ఉదయగిరి, కడప జిల్లా బద్వేలుకు కూడా నీరు అందుతుంది. 2019లో మనమే అధికారంలోకి వచ్చి ఉంటే 2021లోనే ప్రాజెక్టు పూర్తి చేసి నీరిచ్చేవాళ్లం. 2019-2024 మధ్య చీకటి రోజులు వచ్చాయి. గత ముఖ్యమంత్రి వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ దొంగ నాటకాలు ఆడాడు. చీమకుర్తి, మార్కాపురం సభల్లో 2023లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చాడు. ఉత్తుత్తి ప్రాజెక్టుకు రిబ్బన్ కటింగ్ చేశాడు. ఇలా చేయడం మోసం కాదా. నేను చేయగలిగిందే చెబుతున్నాను. వెలిగొండ ప్రాజెక్టుకు పూర్తికి రూ.9081 కోట్ల నిధులు కావాలి. ఇప్పటి వరకూ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.5451 కోట్లు ఖర్చు వ్యయం చేశాం. భూసేకరణకు రూ.484 కోట్లు, పునరావాసానికి రూ.184 కోట్లు ఖర్చు చేశాం. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రణాళిక చేశాం. ఇంకా రూ.2,540 కోట్లు ఖర్చు చేస్తే కానీ వెలిగొండ పనులు పూర్తి కావు. గడచిన 20 నెలల్లో రూ.540 కోట్లు ఖర్చు చేసి పనులు వేగంగా చేపట్టాం. రూ.456 కోట్లతో విలువైన ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశాను. గత పాలకులు ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుకు కేవలం రూ.500 కోట్లు ఖర్చు చేసి పనులు అయిపోయాయని రైతులకు పంగ నామాలు పెట్టారు. మంచి చేసిన వారికి అండగా నిలుస్తేనే ప్రజల జీవితాలు మెరుగు అవుతాయని ముఖ్యమంత్రి అన్నారు.

### రూ.1300 కోట్లతో ప్రతీ ఇంటికీ సురక్షిత తాగునీరు

అన్ని వర్గాలకు న్యాయం చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం. ఎక్కడ పేదలు ఉంటే అక్కడ నేను ఉంటాను. ఎన్నికల్లో చెప్పినట్టే సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పింఛన్ల కోసం ప్రతి ఏటా రూ.34 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తున్నాం. స్త్రీ శక్తి కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. మగవారితో సమానంగా మహిళలకు అవకాశాలు రావాలని డ్వాక్రా సంఘాలు స్థాపించాను. ఈ ఏడాది లక్షమంది ఆడబిడ్డలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రైతులకు మూడు విడతల్లో రూ. 20,000 ఇస్తున్నాం. 2027లో పుష్కరాలకు ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. నల్లమల సాగర్ కు గోదావరి నీళ్లు ఇస్తాం. అది వచ్చేలోగా ఈ ఏడాది జూలై నాటికి నల్లమల సాగర్ పూర్తి చేసి వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేస్తాం. ఈ ప్రాజెక్టు కోసం ఇంకా రూ. 2 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. గతేడాది హంద్రీనీవాపై శ్రద్ధ పెట్టాం. ఈ ఏడాది వెలిగొండ పై శ్రద్ధ పెట్టి ప్రజల జీవితాల్లో జలకళ తీసుకొస్తాం. హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్య ఇస్తున్నాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తున్నాం. సీమతో పాటు మార్కాపురం, ప్రకాశం జిల్లాలను ఉద్యాన పంటలతో అభివృద్ధి చేస్తాం. మార్కాపురాన్ని ఉద్యాన పంటలకు కేంద్రంగా తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలి. రూ.1300 కోట్లు వ్యయంతో నల్లమల సాగర్ నుంచి ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించే బాధ్యత తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### రూ.50 కోట్లతో జిల్లా కలెక్టరేట్ నిర్మిస్తాం

ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే మార్కాపురాన్ని జిల్లాగా చేసి ఇక్కడి ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చాం. మార్కాపురం జిల్లాలో భూ రికార్డుల సమస్యలున్నాయి. మేము అధికారంలోకి వస్తూనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. గత పాలనలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేశారు. అడిగిన భూములు ఇవ్వకపోతే 22ఏలో పెట్టారు. సర్వే రాళ్లపై వారి ఫోటోలు వేసుకున్నారు. మేము రాజముద్రతో పట్టదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. క్యూఆర్ కోడ్ తో భూమి రికార్డులు భద్రంగా తయారు చేయిస్తున్నాం. ఎవరైనా తప్పు రికార్డులు చేస్తే తాట తీస్తామని హెచ్చరిస్తున్నాను. మార్కాపురం జిల్లా నూతన కలెక్టరేట్ భవనానికి రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నాం. 20 నెలల పాలనలో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. యువతకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటాం. అవినీతికి తావు లేకుండా మెగా డీఎస్సీ నిర్వహించాం. కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి చేశాం. వరద నీరు వృథాగా పోకుండా భూగర్భ జలాలు పెంచుతాం. గోదావరి నుంచి 6000 టీఎంసీలు, కృష్ణా నుంచి 1500 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి వెళ్లింది. వెలిగొండ ప్రాజెక్టుకు కావాల్సింది కేవలం 53 టీఎంసీల నీరే. ఈ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య ఉంది. ఫ్లోరైడ్ సమస్య ఉన్న ప్రాంతాల్లో సురక్షిత నీరు సరఫరా చేస్తాం. పరిశుభ్రమైన రాష్ట్రం కోసం ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నాం. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 కార్యక్రమం చేపట్టాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### 2019-24 మధ్య రాష్ట్రానికి చీకటి రోజులు

గత పాలకులు చేయని అపచారం లేదు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారు. కెమికల్స్ కలిపిన నెయ్యితో లడ్డూలు చేసి విక్రయించారు. ఆ నెపాన్ని హెరిటేజ్ పై మోపారు. ఆనాడు బాబాయ్ ని చంపేసి మరుసటి రోజు సాక్షి పత్రికలో నారా సుర రక్త చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టాడు. నోరు తెరిస్తే బూతులు మాట్లాడతారు. నా తల్లి, భార్య, మా పార్టీ నేతలను ఇష్టానుసారంగా దుర్భాషలాడారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి రారు కానీ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలంటారు. వాళ్లు బెదిరిస్తే ఇవ్వాలా. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లు వేస్తేనే ఏదైనా సాధ్యం అని కూడా వారికి తెలీదా? గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంస జరిగింది. ప్రజలు ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయపడ్డారు. గంజాయి, భూ కబ్జాలు, దౌర్జన్యాలతో హడలిపోయారు. నేను ఎవరు తిట్టినా లెక్కపెట్టుకోను. నేను జీవిస్తోంది ప్రజలు, రాష్ట్రం కోసమే. నాకు కుల, మత విభేదాలు లేవు. తెలుగు జాతి అభ్యున్నతి నాకు ముఖ్యం. బడుగు, బలహీన వర్గాలను పైకి తీసుకొచ్చి అవకాశాలు కల్పిస్తాం. నేను ఆనాడు టెక్నాలజీని ప్రమోట్ చేశాను. మన దూరదృష్టి కారణంగా దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. గుజరాత్ రాష్ట్రంలో 25 ఏళ్లుగా ఒకే పార్టీ అధికారంలో ఉంది. మోదీ 3వ సారి ప్రధాని అయ్యారు. మరోసారి అవుతారు. ప్రజలు ఏది మంచి, ఏది చెడు అనేది ఆలోచన చేసి...కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమర్థులను గెలిపించాలని ముఖ్యమంత్రి కోరారు.

### స్థానిక రైతులతో కలిసి ఫీడర్ కాలువ పనులు పరిశీలన

వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ పనుల శంకుస్థాపన అనంతరం రైతులు వెంకటేశ్వరరెడ్డి, సురవరం గండి వీరారెడ్డిలతో సంభాషిస్తూ ఫీడర్ కెనాల్ పనుల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. వెలిగొండ పూర్తి అయితే ఈ ప్రాంత భూగర్భజలాలు కూడా పెరుగుతాయని, బోర్లకు, చెరువులకు నీరు వస్తాయని ముఖ్యమంత్రికి రైతులు వివరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనులు, ఫీడర్ కాలువ పనులు వేగంగా చేపడుతున్నందుకు ముఖ్యమంత్రికి స్థానిక రైతులు ధన్యవాదాలు తెలిపారు. అరటి, బొప్పాయి లాంటి పంటల సాగు చేసేందుకు అనుకూల ప్రాంతమని, మీరే శంకుస్థాపన చేశారు, మీరే ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేస్తున్నారని సీఎంతో రైతులు అన్నారు. ప్రాజెక్టులో రూ.2500 కోట్ల విలువైన పనులు మిగిలి ఉన్నా వాటిని పూర్తి చేయకుండా జాతికి అంకింతం చేసినట్టు గత పాలకులు నాటకాలాడారని ముఖ్యమంత్రి అన్నారు.



### వెలిగొండ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష

ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, పనులు జరుగుతున్న తీరుపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. 11,580 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా ఫీడర్ కాలువ పనులు చేపట్టామని జల వనరుల శాఖ అధికారులు వివరించారు. నల్లమల సాగర్ ప్రాంతంలో మూడు గ్యాప్స్ ఫిల్ చేసి రిజర్వాయర్ ఏర్పడిందని , తద్వారా 53.83 టీఎంసీల నీరు నిల్వ చేసుకునే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. రోజుకు 200 మీటర్ల మేర కాలువ లైనింగ్ పనులు చేస్తున్నామని , 1.80 లక్షల క్యూబిక్ మీటర్ల మేర సైడ్ వాల్ పనులు మే చివరి నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రికి తెలిపారు. ఫ్లడ్ సీజన్ ప్రారంభం అయ్యే సమయానికి ఫీడర్ కాలువ సిద్ధం అయిపోతుందని వెల్లడించారు. 45 రోజుల్లో 45 టీఎంసీల మేర నీరు డ్రా చేసుకుని నల్లమల సాగర్ నింపేందుకు ప్రణాళిక చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలు, కాలువ పనులు తదితర అంశాలను నమూనా ద్వారా వివరించారు. కంబం చెరువును కూడా నింపేలా కాలువను అనుసంధానించినట్టు తెలిపారు. స్థానికంగా వివిధ చెరువులు, నీటి వనరుల్ని నింపేందుకు అవసరమైన స్ట్రక్చర్లను పూర్తి చేయాలని సీఎం అధికారులకు ఆదేశించారు. రూ. 400 కోట్లతో ఈ పనులు చేపట్టేందుకు వీలుగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. వెలిగొండ టన్నెళ్ల పనులు పూర్తి అయ్యాక, పోరుమామిళ్ల, రాచర్లకు కూడా నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి ఎప్పటికప్పుడు తనకు తెలియచేయాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

### మార్కాపురంలో ముఖ్యమంత్రికి అపూర్వ స్వాగతం

నూతన జిల్లాగా ఏర్పడిన తర్వాత తొలిసారి మార్కాపురంలో పర్యటించిన ముఖ్యమంత్రికి ఘన స్వాగతం లభించింది. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. జిల్లా ఏర్పాటు కలను నిజం చేసినందుకు ముఖ్యమంత్రికి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మార్కాపురం జిల్లా కళ, వెలిగొండ జలకళ సభకు హాజరైన ముఖ్యమంత్రికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. వేదిక నుంచి ప్రజల మధ్యకు వేసిన ర్యాంపు పై నడుస్తూ, ప్రజలకు అభివాదం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ప్రజలు హర్షాతిరేకాల మధ్య ఆయన ప్రసంగం యావత్తూ ఉత్సాహంగా సాగింది. సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు, అభిమానులు తరలి వచ్చారు.

## చెంచుగిరిజనులకు శ్రీ స్వామి అమ్మవార్ల ఉచిత స్పర్శదర్శనం








**శ్రీశైలం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంప్రతీ నెలలోనూ ఒకరోజున చెంచుగిరిజనులకు ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించడం జరిగింది. గత నెలలో ముక్కోటి ఏకాదశి రోజున ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. ప్రతీ నెలలో కూడా చివరి బుధవారం రోజున చెంచు గిరిజన భక్తులకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా చెంచు భక్తులకు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం ఉచితంగా దర్శించుకున్నారు. స్థానిక మేకలబండ, హాటకేశ్వరం, సున్నిపెంటలోని చెంచుభక్తులతో పాటు పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం హనుమాపురం తాండ, మాచర్ల మండలం బోధనంపాడు, దుర్గి మండలం తేరాల నుంచి కూడా చెంచు భక్తులు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన చెంచు గిరిజనులకు దేవస్థానం ఉచిత వసతి, అల్పాహార, భోజన సదుపాయం కల్పించింది. అదేవిధంగా దర్శనానంతరం చెంచు భక్తులందరికీ దేవస్థాన అన్నపూర్ణా ప్రసాదవితరణ భవనంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ రోజు ఉదయం చెంచుగిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిద్యాలతో, చెంచు నృత్యాలతో దర్శనానికి విచ్చేశారు. ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద దేవస్థానం అధికారులు వారికి ఆహ్వానం పలికారు. తరువాత కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ చెంచు భక్తులు శ్రీ భ్రమరాంబాదేవివారిని తమ కూతురిగా, శ్రీ మల్లికార్జునస్వామివారిని తమ అల్లునిడిగా భావిస్తారన్నారు. దేవస్థానంలో జరిగే ఆయా ఉత్సవాలలో గ్రామోత్సవం నందు ప్రత్యేకంగా చెంచుల సంప్రదాయ నృత్యాలను దేవస్థానం ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. అలాగే సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో దివ్య కల్యాణమహోత్సవానికి చెంచు భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందన్నారు. శ్రీస్వామివారి ఉచిత స్పర్శదర్శనానికి చెంచుగిరిజన భక్తులను ఎంపిక చేయడంలో స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వారి సహకారాన్ని తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఇస్మాయిల్ వినతి



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** నియోజక వర్గంలోని దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును యర్రగొండపాలెం ముస్లిం యూత్ సోసైటి అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం మార్కాపురంలో జరిగిన ముఖ్యమంత్రి బహిరంగ సభ వద్ద ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల వేదికలో పశ్చిమ ప్రాంతంలోని యర్రగొండపాలెంలో పేద ముస్లిం పిల్లల కోసం ఉర్దు రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.పాఠశాల ఆవశ్యకతను వివరించారు.

## సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన మేకల వల్లరాజు



**త్రిపురాంతకం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్గా అమలు చేస్తూనన్నారని త్రిపురాంతకం మండల పార్టీ అధ్యక్షులు మేకలవలరాజు అన్నారు.బుధువారం వెలుగొండ ప్రాజెక్ట్ ఫీడల్ కెనాల్ శంకుస్థాపనకు సీఎం చంద్రబాబు నాయుడు విచ్చేసినందుకు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని చెప్పారు.

## మంత్రి పయ్యావుల కేశవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవను గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంత్రి తో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో పిడుగురాళ్ల సున్నం మిల్లులకు భారీ పెనాల్టీ విధించడం పాటు కమర్షియల్ ట్యాక్స్ అధికారులు నోటీసులు జారీ చేయడం జరిగిందని ఈ విషయాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకువెళ్లారు దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఎరపతినేని అన్నారు సున్నం వ్యాపారుల సమస్యలను త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామని ఎమ్మెల్యే అన్నారు అదేవిధంగా పలవరైజర్స్ సమస్యలపై కూడా సానుకూలంగా స్పందించాలన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుమంత్రి పయ్యావుల కేశవులు శాలువాతో పూలదండలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ కొత్త వెంకట సుబ్బారావు పల్వరైజర్స్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు


## వధూవరులను ఆశీర్వదించి, ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ జ్యోతి



**బొమ్మలరామారం ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన చిక్క ఉషారాణి కుమార్తె మనస వివాహం రాధాకృష్ణతో బుధవారం నాడు జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి గ్రామ సర్పంచ్ జ్యోతి బీరప్ప హాజరై, ఆడపడుచు కట్నం కింద ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు నల్ల నరసింహ తనవంతు సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## మూసి నది ఒడ్డున గాంధీ విగ్రహం ఏర్పాటు వద్దు

గాంధీ ముని మనవడు...



**హైదరాబాద్ ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని మూసి నది ఒడ్డున మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం ప్రజలను తరలించడం అత్యంత అఘాత చర్యగా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ అన్నారు. పిల్లను కూల్చి గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం స్థలాలు కల్పించడం గాంధీ సిద్ధాంతాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. మహాత్మా గాంధీ జీవించి ఉంటే ఇలాంటి చర్యలను తప్పు పట్టేవారని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు....

## సాయిబాబా గుడి హుండీ దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్

రూ.9 వేలు హుండీ సొమ్ము స్వాదీనం




**గోకవరం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** కొత్తపల్లి గ్రామ మెయిన్ రోడ్ లోని గోకవరం వెళ్ళు మలుపులోని సాయిబాబా గుడిలో ది.వి. 03-02-2026 తేదీ అర్ధరాత్రి ప్రాంతంలో గుడి హుండీ ని బద్దలకొట్టి అందులోని సొమ్మును కొల్లగొట్టినట్లు గుడి కమిటీ మెంబెర్ బడిగంటి సూర్యప్రకాష్ రావు ఫిర్యాదుపై కేసునమోదు చేసి, కేసు ధర్యాప్తులో భాగంగా అదే గ్రామానికి చెందిన కమిడి హేమంత్ దుర్గ ప్రసాద్ ఏ దుర్గా అనువానిని అదుపులోనికి తీసుకుని అతని వద్దనుండి రూ. 9 వేలు హుండీ సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ బుధవారం తెలిపారు. అనంతరం సదరు కమిడి హేమంత్ దుర్గ ప్రసాద్ ను రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం 1 వ అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారివద్ద హాజరుపరచినట్లు అయన తెలిపారు.

## గొప్ప మనసు చాటుకున్న రెయిన్బో స్కూల్ చిన్నారులు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం పట్టణంలోని జెడ్ పి ఉన్నత పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న గోపిక పూర్ణిమ అనే చిన్నారికి తలలో క్యాన్సర్ గడ్డ రావడంతో చికిత్స కొరకు దాదాపు 20 లక్షలు అవడంతో ఆ కుటుంబం దాతల కోసం సహాయాన్ని అర్జించారు. బుధవారం ఎర్రగొండపాలెం పట్టణంలోని రెయిన్బో ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న ఆఫ్రిన్ అనే విద్యార్థిని అలాగే ఒకటో తరగతి చదువుతున్న అయాన్ కలిసి స్కూల్లో విరాళాలు సేకరించి పూర్ణిమ వైద్యం కోసం సహాయంగా అందజేయడం జరిగింది. మానవ దృక్పథంతో చిన్నారులు పెద్ద మనసుతో ఆలోచించి ఒకరికి సహాయం చేయాలని సంకల్పంతో విరాళాలు సేకరించినందుకు స్కూల్ యాజమాన్యం చిన్నారులను అభినందించారు.

## గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి. బూత్ పరిశీలకులు అంజయ్య



**మాచవరం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బూత్ పరిశీలకులు పంగులూరి అంజయ్య అన్నారు. మంగళవారం మాచవరం మండలం గంగిరెడ్డిపాలెం మాచవరం గ్రామాల్లోని పలు బూత్ లను పరిశీలించారు ఈ సందర్భంగా గంగిరెడ్డిపాలెం గ్రామంలోని 160 బూత్ తెలుగుదేశం పార్టీకి 90% పైగా మెజార్టీ వస్తుందని ఈ వార్డులో ఎక్కువమంది ఎస్సీలు తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారన్నారు కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమాలు మండల టిడిపి కన్వీనర్ బిడి గుంచల వెంకటేశ్వర్లు గ్రామ టిడిపి నాయకులు యారాసి నరేంద్ర, రాయల వెంకటేశ్వర్లు ,బాలకృష్ణ ,పోతురాజు ,నారాయణ, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఐ టీ వింగ్ నాయకులు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** వెలుగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ శంకుస్థాపనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఐ టి వింగ్ నాయకులు కందుల. మల్లికార్జున రెడ్డి, పడిదాపు వెంకట్రావులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మార్కాపురం జిల్లా చేశారు. అలాగే పశ్చిమ ప్రాంత జీవనాడి వెలుగొండ ప్రాజెక్ట్ త్వరగా పూర్తిచేసి ప్రజలకు, రైతన్ననికి మేలు చేయాలని వారు కోరారు.

# రెండు నెలల ప్రతికూలను కాళ్లతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారులను అరెస్టు చేయాలి....


సిపిఎం ఆధ్వర్యంలో కుల దురహంకార దిష్టిబొమ్మ దహనం....



**ఆలేరు ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):** నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతరలో దళిత, రజక కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించి, దాడి చేసి, చిత్రహింసలకు గురిచేసి, రెండు నెలల ప్రతికూలను కాళ్ళతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారి దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేర్ పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కుల దురహంకార దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మెరలో జరిగిన మల్లన్న జాతరలో దైవ దర్శనం కోసం వచ్చిన రజక కుటుంబానికి చెందిన గణేష్ మౌనిక దంపతులను ఆ గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి, ఆయన అనుచరులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు అడ్డుకొని, ఘర్షణకు దిగి గణేష్ పై దాడి చేస్తుంటే దండం పెట్టి, వేడుకొని అగ్రవర్ణ పెత్తందారుల దగ్గర తన రెండు నెలల చిన్నారిని పెట్టినప్పటికీ కనికరించకుండా కాళ్లతో తన్ని శిశువును హత్య చేసిన దుండగులపై నేటికీ హత్యా నేరం చేసిన నమోదు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. కేవలం బిఎన్ఎస్ 194 సెక్షన్ నమోదు చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. సెక్షన్ అనుమానాస్పద మృతి, ఆత్మహత్య కేసు గా నమోదు చేసి చేతులు దులుపుకోవడం, పోలీసులు నిందితులను కాపాడడం కోసమే చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. కుల గృహంకార హక్కులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సీనియర్ నాయకులు మోరిగాడి చంద్రశేఖర్, రమేష్, నల్లమాస తులసయ్య, వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేష్, కాసుల నరేష్, గ్యార భాస్కర్, ఐలయ్య, అశోక్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు....

# పలు శుభకార్యాలలో పాల్గొన్న క్యామ.






**భువనగిరి ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):** మాజీ ఎంపీటీసీ సభ్యులు పాదం మంజుల శ్రీశైలంల కుమారుడు వినయ్ కుమార్ వివాహం స్వాతితో బుధవారం నాడు జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేశం హాజరై వధూవరులను ఆశీర్వ. వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా ఆకలమైలారం గ్రామ గ్రామానికి చెందిన అండాలు పాండు దంపతుల కుమార్తె సౌజన్య వివాహం ప్రవీణ్ కుమార్ తో జరిగింది. ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎనుగుల రాకేష్ రెడ్డి, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

# జై శ్రీమన్నారాయణ భక్త బృందంచే సామూహిక పారాయణం







**రాజపేట ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రానికి చెందిన జై శ్రీమన్నారాయణ భక్త బృందం బుధవారం నాడు నిర్వహించిన సామూహిక సహస్ర పారాయణ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండలంలోని రేణిగుంట గ్రామంలో గల శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ద్వితీయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏకరూప దుస్తులు ధరించిన బృందం సభ్యులు పారాయణం గావించారు. శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఎదురుకోలును పురస్కరించుకొని రెండు రోజులపాటు ఆలయ ముక్క మండపంలో స్వామివారిని స్మరిస్తూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.



శ్రీ విష్ణు సహస్ర పారాయణం, లలిత సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను ఆలయ ట్రస్ట్ సభ్యులు అభినందించారు. ముందుగా బృందం సభ్యులు స్వామివారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆధ్యాత్మిక సేవలు, భక్తి భావం పెంపొందించేందుకు జై శ్రీమన్నారాయణ భక్త బృందం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నంగునూరు జగదాంబ, బిర్రు భాగ్యలక్ష్మి, పెంట రజిత, భోగ లత, పుష్పలత, పరమేశ్వరి, నాళ్ల పద్మ, బెజుగం స్వప్న, రాపాక భాగ్యలక్ష్మి, ఉప్పల స్వప్న,


# సేవాలాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల






**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 25.(అఖండభూమి న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా జయంతి వేడుకల సందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించిన అనంతరం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని అన్నారు. బంజరాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు. గిరిజనుల సంస్కృతి సంప్రదాయంలను కాపాడిన మహానియడు అని కొనియాడారు, గిరిజనులను అహింస వైపు నడిపిన మహనీయుడు సంతు సేవాలాల్ అని అన్నారు, సత్యం, సమానత్వం విలువలను బోధిస్తూ బంజరాల ఐక్యతకు సేవాలాల్ కృషి చేశారని గుర్తు చేశారు.జఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, అతను కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి ఆర్డీవో కృష్ణ రెడ్డి, డీఆర్డీఓ నాగిరెడ్డి పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన గొంగిడి....





**ఆలేరు ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని పెద్దఅంబర్పేట్ లో కోల శ్రీనివాస్ కుమారుడి వివాహ వేడుకలు బుధవారం నాడు జరిగాయి. ఈ వేడుకలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్, గొంగిడి మహేందర్ రెడ్డిలు పార్టీ నాయకులతో కలిసి వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన ఆది భోజరాజు కుమారుడి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి మరణానికి కారణమైన నిందితులను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు చంద్రస్వామి డిమాండ్....

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లాలోని కొమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతరలో చాకలి కులానికి చెందిన బేబీ మౌనిక ప్రాణాలను బలిగొన్న ఎనిమిది మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని చిన్నారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో (రాయగిరి మోత్కూర్ ప్రధాన రహదారిలో) బేబీ మౌనికకు నివాళులు అర్పించిన అనంతరం ప్రవృత్తులతో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి, బిసి, బలహీన వర్గాల సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత, బలహీన వర్గాల ప్రజలపై విపరీతమైన దాడులు, దౌర్జన్యాలు



పెరిగిపోయిన అనడానికి ఈ సంఘటనే ఉదాహరణ అని అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడలో కర్ల రాజేష్ లాకప్ మరణం సంఘటన మొదలుకొని నేటి వరకు అనేక హత్యలు, అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలకు అగ్రకుల అహంకారుల దుర్మార్గాలకు తెలంగాణ రాష్ట్రం నిలయంగా మారిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి, చిన్నారి మౌనిక మరణానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొమ్మెర గ్రామం లోని మల్లన్న జాతరలో కులవివక్షతకు గురై రెండు నెలల చిన్నారి ప్రాణాలను బలిగొన్న దుర్మార్గులను అరెస్టు చేసి, కఠినంగా శిక్షించి, చిన్నారి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు సభ్యులు గట్టు విశాల్, బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, ప్రజా సంఘాల నాయకులు పైల్ల గోపాల్ రెడ్డి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, బీసీ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు ఎలగందుల విజయ్ పద్మశాలి, బాబు రజక, శిగ మల్లేష్ గౌడ్, బట్టు సైదులు మాదిగ, బూడిద వెంకన్న గౌడ్, మహేష్, ముప్పిడి పరుశురాం మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# గండీడ్‌లో వార్డు సభ్యులకు దిశానిర్దేశం

ఓరియెంటేషన్ శిక్షణకు హాజరైన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**గండీడ్. ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** గండీడ్ మండల కేంద్రంలోని వ్యవసాయ రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల కోసం నిర్వహించిన ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా హాజరై వార్డు సభ్యులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా గ్రామాలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. గ్రామాల పురోగతికి స్థానిక పాలకవర్గం సమర్థవంతమైన పాలన అందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా జరుగుతాయని, గ్రామం ఒక చిన్న పరిపాలనా విభాగం కాబట్టి రాజకీయ భేదాభిప్రాయాలకు తావు లేకుండా గ్రామ ప్రజలందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు ప్రత్యేకంగా పేదలు, వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, ఈ శిక్షణ ద్వారా గ్రామపంచాయతీ చట్టాలు, పరిపాలనా విధానాలపై స్పష్టత సాధించాలని సూచించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన వార్డు సభ్యులు, ఉపసర్పంచులు, సర్పంచులు సమన్వయంతో ఒక బృందంగా పనిచేసి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. చట్టబద్ధంగా తీర్మానాలు చేసి అభివృద్ధి పనులు చేపట్టాలని, చట్టవిరుద్ధ నిర్ణయాలు తీసుకోరాదని హెచ్చరించారు. చట్టవ్యతిరేక చర్యలు చేపడితే ప్రభుత్వం వార్డు సభ్యులు లేదా సర్పంచులను పదవి నుంచి తొలగించే అధికారం కలిగి ఉందని స్పష్టం చేశారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా, కాలువల నిర్మాణం, వీధి దీపాలు, రహదారులు, ఇందిరమ్మ ఇళ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ నిధుల ఆదాయం--వ్యయాలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గ్రామ పాలకమండలి సభ్యులు సమష్టిగా కృషి చేసి తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఆమె శు భాకాంక్షలు తెలిపారు.

# సూర్యాపేట జిల్లా కమిటీ ఆత్మీయ సమ్మేళనం...!





**ప్రతినిధి కురుపాటి గణేష్ సూర్యాపేట ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట పట్టణ కేంద్రంలో ఏబిఎంబిడబ్ల్యుఏ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు పెరిక అంజయ్య హాజరై మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వారు మాట్లాడారు భవిష్యత్తులో వారి సమస్యలకు పరిష్కార దిశగా తెలంగాణలోని అన్ని మ్యారేజ్ బ్యూరో నిర్వాకుల సంఘాల మాట్లాడి వారిని కలుపుకొని సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకుపోవడానికి సమిష్టిగా అందరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి అధ్యక్షులు కీసర రవీందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల కౌశల్య,గౌరవ అధ్యక్షులు రాము గౌడ్,ఉపాధ్యక్షులు కొండ రవి,స్టేట్ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య,సభాధ్యక్షులు లింగ మంతుల గౌడ్,జనరల్ సెక్రెటరీ రమేష్,బిక్షమయ్య,నరసింహ,నల్గొండ జిల్లా అధ్యక్షురాలు చింతల నాగలక్ష్మి,జనరల్ సెక్రెటరీ వంగూరి పంది సీను,నరసింహ,సలహాదారులు అజిత్ భాష,పట్టణ అధ్యక్షులు అబ్దుల్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వసంత లక్ష్మి,నాగేంద్ర,వీరమ్మ వెంకన్న గౌడ్,సుధాకర్,అనుష,తదితరులు పాల్గొన్నారు..

# అంబారిపేట ఎల్లమ్మను దర్శించుకున్న మాజీ జడ్పిటిసి తిరుమల్ గౌడ్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబారీపేటలోని రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో బుధవారం మాజీ జడ్పిటిసి తిరుమల్ గౌడ్ పాల్గొన్నారు. ఆయన అమ్మవారిని దర్శించుకొని, మొక్కుకున్నారు. ఎల్లమ్మ తల్లి దీవెనలు అందరికీ ఉండాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ గౌడ్, సీతారాం మధు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ ఇకపై కేరళం.. రాష్ట్రం పేరు మార్పునకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** త్వరలోనే కేరళ రాష్ట్రం పేరు కేరళంగా మారనుంది. తమ రాష్ట్రం పేరు మార్చాలంటూ కేరళ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను మంగళవారం కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. త్వరలో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. పీఎంవో కాంప్లెక్స్ సేవాతీర్థ్‌లో తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతమున్న కేరళ రాష్ట్రం పేరు మలయాళంలో 'కేరళం' కాబట్టి దానిని కేరళంగా మార్చాలంటూ కేరళ శాసనసభ గతంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది.

# ప్రాణాల్ని సైతం లెక్కచేయని దొంగల దురాగతాలు



**మణుగూరు, ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామ పంచాయతీ వేంకటపతి నగర్ ప్రాంతంలోని కోడిపుంజుల వాగు ప్రక్కన గల వ్యవసాయ క్షేత్రంలోని రైతులు బుధవారం ఉదయం విద్యుత్ మోటార్లను ఆన్ చేద్దామని వెళ్లిన రైతులకి విద్యుత్ మోటర్లకి నిర్మించినటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మరాన్ని గుర్తుతెలియని కొందరు దుండగులు కరెంట్ సరఫరాన్ని సైతం లెక్కచెయ్యకుండా కింద పడవేసి దానిలో గల రాగి, అల్యూమినియం వస్తువులని అపహరించారు అని గుర్తించడం జరిగింది.దీనితో నీళ్ళ సదుపాయం లేకుండా పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.ఊరికి పక్కనే దొంగలకి అద్దు అదుపు లేకుండా పోయింది,ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి దొంగలని గుర్తించి రైతులకు న్యాయం చెయ్యాలని అదేవిధంగా పోలీసులు దీనిపై సమగ్ర విచారణ జరిపి మరల ఇలాంటి దొంగతనాలు జరగకుండా చెయ్యాలని రైతులు కోరుకుంటున్నారు.




# కుమ్మెర మల్లన్న జాతరలో చిన్నారి మృతి ఘటనపై తీవ్ర ఆందోళన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో నిర్వహించిన కుమ్మెర మల్లన్న దేవాలయం జాతరలో చోటుచేసుకున్న చిన్నారి అనుమానాస్పద మృతి ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.గుడి సమీపంలో జరిగిన ఘర్షణలో రెండు నెలల పసికందు తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు సమాచారం.ఘటనకు సంబంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాలు,సామాజిక వర్గాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. "ఒక చిన్నారి ప్రాణం తీసిన దుర్మార్గుడిని చట్టం ముందు నిలబెట్టి అత్యంత కఠినంగా శిక్షించాలి.నిందితుడికి రాజకీయ మద్దతు ఉండకూడదు" అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాసరి సాంబశివరావు మాట్లాడుతూ...జాతర వంటి పవిత్ర కార్యక్రమంలో ఇలాంటి అమానుష ఘటన జరగడం దురదృష్టకరం.బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలి.నిందితులను అరెస్ట్ చేసి, వేగవంతమైన విచారణ జరపాలి అని అన్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఎస్సీ,ఎస్టీ చట్టం కింద కూడా కేసు నమోదు చేసినట్లు సమాచారం.పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలికితీసి,బాధ్యులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని అన్నారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడంతో పాటు భద్రత కల్పించాలని సంఘాలు కోరుతున్నాయని,చిన్నారి మృతి ఘటనపై రాష్ట్ర నాయకులు స్పందించి,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# చిన్నారుల విద్యకు ఆర్థిక సహాయం అందించిన క్యామ





**యాచారం ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని చింతపట్ల గ్రామానికి చెందిన గడ్డమీద మల్లేష్ సంతోష ఇటీవల ఆకస్మిక మరణం పొందడంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలైన విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేశం బుధవారం నాడు వారి చదువుల కోసం 20,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చిన్నారులకు అందజేశారు. భవిష్యత్తులో చిన్నారులకు అన్ని రకాలుగా అండ దండగ ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిన్నారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలకు, తదితరులు పాల్గొన్నారు

# నేడు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



**ఆలేరు ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామంలోని బేతి అంజిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో (గురువారం నాడు) నేడు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు, మామిడి తోటలలో చేపట్టవలసిన సస్యరక్షణ కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశోధకులచే రైతులకు సలహాలు, సూచనలను అందించడం జరుగుతుందని చెప్పారు. మామిడి పంట దిగుబడి పెంచేందుకు ఉపయోగించే ఫ్రూట్ కవర్ల వినియోగం పై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్, మామిడి రైతులు పాల్గొని తమకు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు....

# వెన్నచేడ్‌లో రంజాన్ ఐక్యత గర్జన

కాంగ్రెస్ నేత దోమ పులిందర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఘనవిజయం



**గండీడ్. ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** వెన్నచేడ్ గ్రామం రంజాన్ ఆధ్యాత్మిక వెలుగులతో కళకళలాడింది. పవిత్ర ఉపవాస దీక్షలను ముగించుకున్న ముస్లిం సోదరుల కోసం కాంగ్రెస్ నాయకుడు దోమ పులిందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు గ్రామంలో ఐక్యతకు నాంది పలికింది. సాయంత్రం నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఉపవాస విరమణ చేయగా, వివిధ వర్గాల నాయకులు, గ్రామ ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో సౌభ్రాతృత్వం ప్రతిఫలించేలా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ ఇఫ్తార్ విందుకు మాజీ సర్పంచ్ గంగుల పుల్లారెడ్డి, కమ్మరి రమేష్ చారి, షేక్ అలీ, అరబ్ ఖాజా, రాములు గౌడ్, బాలయ్య, రాములు, గువ్వల వెంకటయ్య, మైసగళ్ల గోపాల్, చల్ల వీరేంద్ర, ఎండి ఇజాజ్ పాషా, దొడ్డే బాలరాజ్ తదితరులు హాజరై ఐక్యతకు చిహ్నంగా నిలిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంజాన్ మాసం కేవలం ఆధ్యాత్మిక సాధన మాత్రమే కాదని, పరస్పర గౌరవం, సహనం, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామంలో మతసామరస్యాన్ని కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. వెన్నచేడ్‌లో జరిగిన ఈ ఇఫ్తార్ విందు సామాజిక ఐక్యతకు మార్గదర్శకంగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.



## రేపటి నుంచి జనసేన సభ్యత్వాలు ప్రారంభం...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి! ఫిబ్రవరి 25 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీకి సంబంధించిన క్రియాశీలక సభ్యత్వాలు దేశవ్యాప్తంగా రేపటి నుంచి ప్రారంభం అవుతున్నాయని జనసేన పార్టీ కామారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు జాజారి దినేష్ తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి జన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు వీలైనంత ఎక్కువగా జనసేన క్రియాశీలక సభ్యత్వాలు చేయాలని, 400/- రూపాయల జనసేన సభ్యత్వం ద్వారా ఐదు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని, జనసేన పార్టీలో క్రియాశీలకంగా పార్టీ కార్యక్రమాల్లో పనిచేయవచ్చని పేర్కొన్నారు.

## మురుగునీరును తరలించి దోమల నివారణ కోసం చర్యలు తీసుకోవాలి.

బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ జమాల్ డిమాండ్...



ఆలేరు ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారిపై గల మైనార్టీ ఫంక్షన్ హాల్ సమీపంలో రత్నాల వాగులోకి వెళ్లాల్సిన మురుకు నీరు ఫంక్షన్ హాల్ సమీపంలోనే నేర్చుకోవడంతో దోమలు, పందులు ఇతర క్రిమి కీటకాలకు నిలయంగా మారిందని బిఆర్ఎస్ పార్టీ ఆలేరు సోషల్ మీడియ ఇంచార్జి మహమ్మద్ జమాల్ డిమాండ్ చేశారు. మురుగునీరు తరలించేందుకు నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గం చర్యలు తీసుకోవాలని కోరారు....

## వికలాంగుల పెన్షన్ను ఆరువేల రూపాయలకు పెంచాలి

బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి ఐదు శాతం నిధులు కేటాయించాలి...

ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన....



**భువనగిరి ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):** గత శాసనసభ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్లు వెంటనే అమలు చేసి, బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి ఐదు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ రెండు సంవత్సరాలు కావస్తున్న నేటి వరకు పెన్షన్ పెంపు ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. వికలాంగుల పరిరక్షణ చట్టం 2016 ను పకడ్బంధిగా అమలు చేసి, వికలాంగుల సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్ర బడ్జెట్లో ఐదు శాతం నిధులు కేటాయించాలని కోరారు. గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తూ విబి జీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు అందిస్తున్న సహాయ పరికరాల కోసం నోటరీ, అఫ్డేట్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు బొల్లెపల్లి స్వామి, ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, జిల్లా నాయకులు కీసర వెంకటరెడ్డి, గొడుగు దాసు, నాగు, నరసింహ, పున్న శ్రీధర్, శివగల రాములు, ఏశాల గోపి, పర్వతం సాలమ్మ, గర్దాసు సత్తయ్య, యాట చందు, హరిబాబు, మంచాల జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు....


## చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన సిఐటియు బృందం





**హైదరాబాద్ ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో కుల దురహంకార హత్యకు గురైన రెండు నెలల చిన్నారి కుటుంబాన్ని బుధవారం నాడు సిఐటియు బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. చిన్నారిని హత్య చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఎం పద్మశ్రీ, రాష్ట్ర కార్యదర్శులు కూరపాటి రమేష్, పుప్పాల శ్రీకాంత్, జిల్లా సిఐటియు నాయకులు, కార్యకర్తలు, చిన్నారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు





**రాజపేట ఫిబ్రవరి 25. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని మొల్లగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు సూపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుబులోత్ శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్గా ఆర్ వైష్ణవి, డిఈవోగా ఎం పవన్ తేజ, ఎంఈఓ గా వి అక్షిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎన్ నందిని, ఉపాధ్యాయులుగా జి హరీష్, బి శ్రీ చందన, జి పావనీలు వ్యవహరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం ఉపాధ్యాయులు చిక్క ఉదయ్ కుమార్ సహాయ సహకారాలు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జన్నపల్లి బాలరాజు రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రెడ్డి బోయిన పోచమ్మ రాజు, తదితరులు పాల్గొన్నారు...

# చేదు అని చిన్నచూపు చూడకండి.. వేపతో వెలకట్టలేనన్ని ప్రయోజనాలు











వేపాకు అనేది అందరికీ సులభంగా దొరకుతుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని చెబుతుంటారు. అనేక ఔషధ గుణాలు ఉన్న ఈ మొక్క రుచి చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి మాత్రం అనేక ప్రయోజనాలు కలిగిస్తుందంట. కాగా, అవి ఏవో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం.


వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది. వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది.

శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు. శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు.

ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.


అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది. అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది.


# ఫోన్ ఎక్కువగా చూడటం వలన బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా?












ప్రస్తుతం బ్రెయిన్ ట్యూమర్ కేసులనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. తీసుకుంటున్న ఆహారం, జీవన శైలి, వర్క్ ప్రెషర్ ఇలా చాలా కారణాల వలన అనేక మంది బ్రెయిన్ ట్యూమర్ బారిన పడుతున్నారు. మెదడులో కణితి కనిపించడాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కాగా, నేడు ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం. కాబట్టి అసలు బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏంటి? ఎక్కువగా ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అనే విషయాల గురించి తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం.

బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు. బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు.

అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు. అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు.

బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట. బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట.

అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట. అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట.

# స్టార్ హెూటళ్లలో చెఫ్‌లు తెల్ల టోపీలు ఎందుకు ధరిస్తారు? అసలు కారణం ఇదే!



నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు.. స్టార్ హెూటళ్ళు, రెస్టారెంట్లలో వివిధ వంటకాలు తయారు చేసే చెఫ్‌లు పూర్తి అర్హతలు ఉండే ఆ ఉద్యోగానికి వస్తారు. చెఫ్‌గా ఉండటం కూడా ఒక వృత్తి.. ఇలా ఎందుకు ధరిస్తారోనని మీరెప్పుడైనా ఆలోచించారా?

### చెఫ్‌లు తెల్లటి టోపీలు ఎందుకు ధరిస్తారు?

చెఫ్‌లు ధరించే తెల్ల టోపీని పాక కళకు చిహ్నంగా భావిస్తారు. దీనిని ధరించడం కేవలం ఒక సంప్రదాయం కాదు, ఇది ఒక ఫ్యాషన్. దీని వెనుక అనేక నిర్దిష్ట కారణాలు ఉన్నాయి. అవి చెఫ్‌లు ధరించే ఈ తెల్ల టోపీని టోక్ లేదా టోక్ బ్లాంచ్ అంటారు. 100 మడతలు ఉన్న టోపీ పాక నైపుణ్యాన్ని సూచిస్తుంది. మొత్తంమీద మడతలు ఉన్న ఈ స్థూపాకార టోపీని చెఫ్ వృత్తికి చిహ్నంగా చెబుతారు.

### రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి?

### ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం

**తెల్ల టోపీ చరిత్ర:**

టోక్ బ్లాంచ్ ధరించే చెఫ్‌ల ఆచారం 18వ శతాబ్దంలో ఫ్రాన్స్‌లో ఉద్భవించింది. ప్రసిద్ధ చెఫ్ మేరీ-ఆంటోయిన్ కారమ్ చెఫ్ టోక్ అనే తెల్లటి కోటును ప్రవేశపెట్టారు. గతంలో ఫ్రెంచ్ చెఫ్‌లు కాస్క్ ఎ మాచే అనే స్టాకింగ్ క్యాప్‌ను ధరించేవారు. తరువాత వంటగది పరిశుభ్రతకు సంబంధించిన కారణాల వల్ల వారు తెల్లని దుస్తులు ధరించడం ప్రారంభించారు. ఆ తర్వాత నైపుణ్యం, వృత్తి నైపుణ్యాన్ని సూచించడానికి చెఫ్‌లు 18-అంగుళాల తెల్లని టోపీలను ధరించడం ప్రారంభించారు.

### ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?

**ఆరోగ్య కారణాల వల్ల తెల్ల టోపీ:**

చెఫ్‌లు టోపీలు ధరిస్తారు. సంప్రదాయం కోసం మాత్రమే కాదు. ఇది ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్. వంట చేసేటప్పుడు భద్రత, పరిశుభ్రతను కాపాడుకోవడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వంటగది పరిశుభ్రత కారణాల వల్ల చెఫ్‌లు ఈ పొడవైన తెల్లటి టోపీలను ధరిస్తారు. ఇది ఆహారంలోకి జుట్టు రాకుండా నిరోధిస్తుంది. ఇది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి వీలు కల్పిస్తుంది. మరొక కారణం ఏమిటంటే ఈ టోపీలు చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉంటాయి. వంట చేసేటప్పుడు శరీరం వేడిగా ఉంటుంది. దీనివల్ల చెమట పడుతుంది. అందువల్ల చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉన్న ఈ టోపీలను చెఫ్‌లు పరిశుభ్రత కారణాల వల్ల ధరిస్తారట. ఇది చెఫ్‌లు పనిలో వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణను కొనసాగించడానికి సహాయపడుతుంది.

### మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్‌తో మార్కెట్ షేక్!

అయితే, నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు, పిల్‌బాక్స్ టోపీలు, బేస్‌బాల్ క్యాప్‌లను ధరిస్తారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559